ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +





మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 48 | ఆదివారం 16 నవంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

# సూపర్ హిట్



- విశాఖ సీఐఐ సదస్సు సూపర్ సక్సెస్..
- అంచనాలకు మించి పెట్టుబడుల వెల్లువ..
- పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంలో సఫలం...
- రాష్ట్రాన్ని డబుల్ ఇంజన్ స్పీడ్‌తో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి..
- సక్సెస్ వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి అభినందనీయం...

**విశాఖపట్నం, నవంబర్ 15 :**

విశాఖ సీఐఐ సదస్సు సూపర్ సక్సెస్ అయిందంటే.. దానికి కొన్ని నెలలపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన కృషే కారణం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌తో పాటు మిగిలిన మంత్రులు పట్టువదలకుండా చేసిన ప్రయత్నాలు.. దేశ విదేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంతోనే ఇది సాధ్యమైంది. అన్నింటికీ మించి.. ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలు, పరిశ్రమలకు ఇస్తున్న ప్రోత్సాహకాల కారణంగా.. అసాధ్యం, సుసాధ్యమైంది. కంపెనీలను తీసుకురావాలి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. రాష్ట్రాన్ని డబుల్ ఇంజన్ స్పీడ్‌తో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పెట్టుబడుల సదస్సు ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. ఈ సదస్సులో పారిశ్రామికవేత్తల నుంచి ఓ రేంజ్‌లో స్పందన వచ్చింది. పెట్టుబడులు వెల్లువలా వచ్చాయి. పెద్ద ఎత్తున క్యూ కట్టిన కంపెనీలు.. అంచనాలకు మించి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.సదస్సు ప్రారంభానికి ముందే సీఎంతో పాటు మంత్రులను కలిసి ఒప్పందాలు చేసుకున్నాయి..

2లో




# దాడి అనాగరిక చర్య

- ఇది పోలీసుల నిర్లక్ష్యానికి సాక్ష్యం..
- చంద్రబాబు అండతోనే అల్లరి మూకలకు ధైర్యం..
- ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ స్వేచ్ఛను నమ్మే ప్రతి పౌరుడిపై దాడి ఇది...
- హిందూపురం వైసీపీ కార్యాలయం దాడిపై స్పందించిన జగన్...




**తాడేపల్లి, నవంబర్ 15 :**

హిందూపురంలో వైఎస్సార్సీపీ కార్యాలయంపై దాడి ఘటనను వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఖండించారు. ఇది వైఎస్సార్సీపీపై దాడి మాత్రమే కాదని.. ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అన్నారు.వైఎస్సార్సీపీ కార్యాలయంపై టీడీపీ నేతలు, బాలకృష్ణ (మిగతా 2లో)

# సింగపూర్‌కు విమానం

## విజయవాడ నుంచి సింగపూర్‌కు విమాన సర్వీసులు




**విజయవాడ, నవంబర్ 15 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాసులతో పాటు, సింగపూర్ లో ఉన్న ప్రవాసాంధ్రులు సంతోషపడే శుభవార్త చెప్పింది ఏపీ ప్రభుత్వం. ఎంతో కాలంగా వేచి చూస్తున్న సింగపూర్ విజయవాడ అంతర్జాతీయ విమాన సర్వీసు పునః ప్రారంభం అవుతున్నట్టు ఏపీ సర్కార్ ప్రకటించింది. విజయవాడ సింగపూర్ మధ్య ప్రత్యక్ష విమాన ప్రయాణాన్ని (మిగతా 2లో)

## కృత్రిమ మేధతో ఉద్యోగాలకు

# ముప్పులేదు

- కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది
- 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ధ్యేయం
- ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్




**విశాఖపట్నం, నవంబర్ 15 :**

కృత్రిమ మేధ (ఏఐ) మానవాళికి ముప్పు కాదని, అది మానవత్వాన్ని మరింతగా తీర్చిదిద్దుతుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రతి పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందని తాను బలంగా నమ్ముతున్నానని ఆయన తెలిపారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ సదస్సులో రెండో రోజు 'ఏఐ-భవిష్యత్తులో ఉద్యోగాలు' అనే అంశంపై జరిగిన చర్చలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏఐని (మిగతా 2లో)

# ఇళ్లను కాల్చిన కాకి

- కార్తీక దీపం ఎత్తుకెళ్లి గుడిసెలపై వేసిన కాకి
- నాలుగు గుడిసెలు దగ్ధం..
- పంటకోసం తెచ్చిన డబ్బు బూడిద..
- సుమారు రూ 4 లక్షల ఆస్తి నష్టం...



**విజయనగరం, నవంబర్ 15 :**

అదృష్టం అడ్డం తిరిగితే అరటి పండు తిన్నా పన్ను విరుగుతుంది అని ఏదో సినిమాలో చెప్పినట్టు మన టైం బాగోకపోతే తాడే పామై కరుస్తుంది. ఇక అటువంటి ఘటన విజయనగరం జిల్లాలో చోటుచేసుకుంది. సహజంగా మనం బయట ఏమైనా పెడితే (మిగతా 2లో)

# ఐబొమ్మ రవి అరెస్టు

## టాలీవుడ్ నిర్మాతలకు చుక్కలు చూపిన ఐబొమ్మ వెబ్సైట్ ఊపిరి పీల్చుకున్న సినీ నిర్మాతలు..



**హైదరాబాద్, నవంబర్ 15 :**

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి (మిగతా 2లో)

# నౌగాం పేలుడు ఉగ్రకుట్ర కాదు

- అనుకోకుండా జరిగిన ప్రమాదమే..
- జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి..
- ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ..



**శ్రీ నగర్, వంబర్ 15 :**

శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.ఎద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా (మిగతా 2లో)

# బలమైన ఈసీ అవసరం

- నితీష్‌కుమార్‌కి అభినందనలు..
- యువనేత తేజస్వి పనితీరుపై ప్రశంసలు...
- ఈసీ ప్రతిష్ట దేశంలో ప్రస్తుతం పాతాళానికి చేరింది....
- బీహార్ ఎన్నికలపై తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు..



**చెన్నై , నవంబర్ 15 :**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా 202 సీట్లతో ఎన్డీఏ ఘన విజయాన్ని దక్కించుకోగా.. మహాగఠ్‌బంధన్ ఘోర పరాభవం పాలైంది. ఈ నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తన ప్రత్యేక విశ్లేషణను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ప్రకటనలో ఆయన విజయం సాధించిన నితీష్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూనే.. ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా కష్టపడిన తేజస్వీ యాదవ్‌పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు భారత ఎన్నికల సంఘం పని తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ విషయం కాస్తా జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. "బీహార్ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన సీనియర్ నాయకులు నితీష్ కుమార్ కి నా అభినందనలు. బీహార్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. అదే విధంగా అలసిపోకుండా ప్రచారం చేసిన యువ నాయకులు తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను" అని స్టాలిన్ మొదట పేర్కొన్నారు. ఆ తర్వాత ఫలితాలు ఈసీఐ దుశ్చర్యలను (మిగతా 2లో)

# చిన్న కమ్మకళ్యాన్ కనిపించలేదేంటబ్బా!

## విశాఖ సదస్సులో కనిపించడంలేదు.....వైసీపీ నేత అంబటి రాంబాబు ఎద్దేవా



**అమరావతి, నవంబర్ 15 :**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు.తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు నేడు ఓ పోస్ట్ పెట్టారు. "విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన సమ్మిట్‌లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా ఆయన ట్యాగ్ చేశారు. ప్రస్తుతం అంబటి చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌తో పోటీపడే నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలుచేస్తున్నారని వ్యాఖ్యానించారు. పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి విద్య మాత్రమే... అనిభావించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. విద్య , వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేశారు. కట్ చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకవైపు కల్తీ మద్యాన్ని విస్తరించి, విద్య, వైద్యాన్ని పేద మధ్యతరగతి ప్రజలకు దూరం చేశారు. దీనికి తోడుగా విశాఖ బీచ్ లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే సౌకర్యాన్ని కల్పించి , గోవాతో పోటీ పడే విధంగా విశాఖ బీచ్ ఉండాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అంటున్నారు! రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలు చేస్తున్నది ఎవరు? మీరే గమనించండి!" అంటూ శ్యామల పోస్ట్ చేశారు.

# ఇళ్లను కాల్చిన కాకి

(మొదటి పేజీ (తరువాయి))

పక్షులు, జంతువులు వాటిని తీసుకుని వెళ్లడం అప్పుడప్పుడు చూస్తూ ఉంటాం. అవేవో తినే వస్తువులు అయితే పర్వాలేదు కానీ ఒక కాకి దీపాన్ని ఎత్తుకెళ్లి విధ్వంసం సృష్టించింది.కార్తీక మాసం పూజలు, దీపారాధన విజయనగరం జిల్లాలో చోటు చేసుకున్న ఈ ఉదంతం ప్రతీ ఒక్కరినీ విస్మయానికి గురిచేసింది. అసలు కాకి దీపాన్ని తీసుకువెళ్లి ఏం చేసింది అనేది తెలుసుకుందాం. విజయనగరం జిల్లాలోని గరివిడి మండలం కోనూరు గ్రామంలో ఒక ఇంటి డాబా పైన కార్తీకమాసం సందర్భంగా పూజలు నిర్వహించారు. ఆ తర్వాత తులసి కోటలో దీపాన్ని పెట్టి పూజ చేసి వెళ్లిపోయారు.కార్తీక దీపాన్ని ఎత్తుకెళ్ళి పూరి గుడిసెలపై వేసిన కాకి.. నాలుగిళ్ళు దగ్ధం ఆపై అక్కడకు వెళ్లిన కాకి తులసికోట వద్ద పెట్టిన దీపాన్ని ఎత్తుకెళ్లి పక్కనే ఉన్న ఒక తాటాకు ఇంటి పైన పడేసింది. దీంతో ఒక్కసారిగా మంటలు అంటుకొని ఆ ఇల్లు తగలబడిపోగా, దాని పక్కనే ఉన్న మరో మూడు ఇళ్లకు కూడా మంటలు వ్యాపించి నాలుగు తాటాకు ఇళ్ళు బుగ్గిపాలయ్యాయి. నంబూరి గోపి, రెడ్డి సాంబ, కొక్కెర మాలచ్చమ్మ, మహంతి లక్ష్మీలకు చెందిన నాలుగు తాటాకు ఇళ్ళు అగ్నికి ఆహుతయ్యాయి. పంట పెట్టుబడులకు తెచ్చిన డబ్బు, బంగారం కాలి బూడిద అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో కౌలు రైతుగా పని చేసుకునే గోపి రబీ పెట్టుబడుల కోసం లక్ష రూపాయలు అప్పుగా తెచ్చి ఇంట్లో పెట్టారు. ఆ డబ్బుతో పాటు, అర తులం బంగారం కూడా కాలి బూడిదయ్యింది. తాసిల్దారు సిహెచ్ బంగారు రాజు సంఘటన స్థలాన్ని సందర్శించి నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేశారు.

# ఐ బొమ్మ రవి అరెస్టు

(మొదటి పేజీ (తరువాయి))

తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు.అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా. సినీ ఇండస్ట్రీ నష్టాలకు కారణం మేం కానే కాదు.. నిర్మాతలు, హీరోలే దీనికి కారణం. సినిమా బడ్జెట్లో ఎక్కువ శాతం హీరోల రెమ్యునరేషన్లకే వెళ్లిపోతుంది. విదేశాల్లో షూటింగుల పేరుతో బడ్జెట్‌ని విపరీతంగా పెంచేస్తున్నారు. అదే ఇండియాలో షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గుతుంది. అనవసర ఖర్చు పెట్టేసి దాని రికవరీ కోసం ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకు. చావుకి భయపడని వాడు దేనికీ భయపడడు. మేం ఎక్కడున్నా భారతీయుల కోసం మరీ ముఖ్యంగా తెలుగు వాళ్ల కోసం పనిచేస్తూనే ఉంటాం" అంటూ ఐబొమ్మ పోస్ట్ పెట్టింది.

# నౌగాం పేలుడు ఉగ్రదాడి కాదు

(మొదటి పేజీ (తరువాయి))

ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్-ఎ-మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్? మాడ్యూల్?పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్? శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్? స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్? 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్? పోలీస్ చీఫ్? నళిన్ ప్రభాత్? మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్?లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్?కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్ముకశ్మీర్? పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్? నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్?తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్?లో డా.ముజమ్మిల్, డా.అదీల్?ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్?ఏ టెస్ట్?లో ఉమర్? ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్మూకశ్మీర్?లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

# బలమైన ఈసీ అవసరం

(మొదటి పేజీ (తరువాయి))

కడిగిపారేయవని చెప్పారు. ఈసీఐ ప్రతిష్ట ప్రస్తుతం పాతాళానికి చేరిందని చెప్పారు. ఈ దేశ పౌరులు ఒక బలమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఓడిపోయిన వారిలో కూడా విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీహార్ ఎన్నికల ఫలితాల ద్వారా అందరూ నేర్చుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన పాఠాలు ఉన్నాయని చెప్పిన సీఎం స్టాలిన్.. వాటిని విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు నాలుగు ప్రధాన అంశాలను ప్రతిబింబిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో ఒకటి సంక్షేమ పథకాల అమలని, రెండోది సామాజిక, సైద్ధాంతిక కూటములని తెలిపారు. ఇక మూడోది స్పష్టమైన రాజకీయ సందేశమని, నాలుగోది చివరి ఓటు పడే వరకు అంకిత భావంతో కూడిన నిర్వహణ ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను ఇండియా కూటమి నాయకులు అర్థం చేసుకోగల సమర్థులు అని.. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించగలరని స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఒకవైపు విజేతను అభినందిస్తూనే.. మరోవైపు ఎన్నికల ప్రక్రియ యొక్క అత్యున్నత సంస్థ పని తీరుపై ఇంత తీవ్రంగా వ్యాఖ్యానించడం ద్వారా స్టాలిన్ దేశంలో ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల్లో విపక్షాల ఉమ్మడి వ్యూహం, ఈసీఐ పారదర్శకతపై దృష్టి పెట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# దాడి అనాగరిక చర్య

(మొదటి పేజీ (తరువాయి))

అనుచరులు జరిపిన హింసాత్మక దాడి ప్రజాస్వామ్యంపై నేరుగా జరిగిన దాడి. కార్యాలయాన్ని ధ్వంసం చేయడం, ఫర్నిచర్ను పగలగొట్టడం, అద్దాలను విరగ్గొట్టడం, కార్యకర్తలపై దౌర్జన్యం చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువల పతనాన్ని సూచిస్తున్నాయి. ఈ దాడిపై పోలీసులు ఎలాంటి చర్య తీసుకోకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది.ఇది నిర్లక్ష్యం కాదు.. ప్రజాస్వామ్య వ్యవస్థను చంద్రబాబు నాయకత్వంలో దుర్వినియోగం చేస్తున్నారన్న హెచ్చరికగా భావించాలి. టీడీపీ హింసాత్మక చర్యలు, చంద్రబాబు నాయకత్వం మద్దతుతో గుంపుల ధారాళాన్ని ప్రోత్సహించడం, భయపెట్టి ప్రత్యర్థులను అణచివేయాలనే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తున్నాయి.ప్రత్యర్థి పార్టీల ప్రాథమిక హక్కులను రక్షించలేని ప్రభుత్వానికి పాలన గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ స్వేచ్ఛను నమ్మే ప్రతి పౌరుడిపై ఈ దాడి జరిగినట్లే. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని తన ఎక్స్ ఖాతాలో దాడికి సంబంధించిన వీడియోతో సహా వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.

# సింగపూర్‌కు విమానం

(మొదటి పేజీ (తరువాయి))

ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం పైన సంతకం చేసింది.ఏపీ, సింగపూర్ ల మధ్య ప్రత్యక్ష విమాన ఒప్పందం నిన్న జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో సింగపూర్ హోంమంత్రి మరియు న్యాయమంత్రి కె. షణ్ముగం మరియు సింగపూర్ విదేశాంగమంత్రి గన్ సియో హువాంగ్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వారితో మాట్లాడి ఏపీ మరియు సింగపూర్ ల మధ్య విమాన ఒప్పందం పైన సంతకం చేశారు. దీనిని సాధ్యం చేయడంలో మద్దతు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ విమాన సర్వీస్ తో టూరిజం అభివృద్ధి ఇదిలా ఉంటే ఈ విమాన సర్వీసు వల్ల తెలుగు ప్రజలకు సింగపూర్ తో మంచి సంబంధాలు ఏర్పడతాయని, టూరిజం అభివృద్ధికి కూడా ఇది దోహదం చేస్తుందని ఏపీ బస్సులతో పాటు సింగపూర్ లో ఉన్న ప్రవాసాంధ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నేరుగా విజయవాడ సింగపూర్ విమానాలు నడవడం వల్ల ప్రయాణ సమయంలో తగ్గుతుందని ఆడవారి మాటలకు టికెట్ ధరలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. చంద్రబాబు సింగపూర్ పర్యటన సమయంలో విజ్ఞప్తి అయితే గత జూలైలో ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన సందర్భంగా సిబీఎన్ తెలుగు డయస్పోరా మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్లో పాల్గొన్నారు. అప్పుడు ఏపీ ఎన్నార్టీ తరఫున సింగపూర్ తెలుగు డయాస్పోరా చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు, మంత్రి లోకేష్ ఈ విషయంలో చాలా చొరవ తీసుకున్నారు.వంద రోజుల్లోనే విమాన సర్వీసులను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో వివిధ మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసి వంద రోజుల్లోనే విమాన సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. దీంతో గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి సింగపూర్‌కు ఇండిగో సర్వీసులు ప్రారంభమయ్యాయి. గతంలో తగినంత మంది ప్రయాణికులు లేరని వైసిపి హయాంలో విమాన సర్వీసులను నిలిపివేశారు. మళ్లీ ఇప్పుడు ఐదేళ్ల తర్వాత సర్వీసులు ఇండిగో సంస్థ ప్రారంభించింది. వయబులిటీ ఫండింగ్ లేకుండా వారంలో మూడు రోజులు విమాన సర్వీసులు నడపనున్నారు.

# సిఐఐ సదస్సు సూపర్ హిట్




(మొదటి పేజీ (తరువాయి))

పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు. విశాఖ భాగస్వామ్య సదస్సులో భాగంగా తొలిరోజే 400 కంపెనీలతో ప్రభుత్వానికి ఒప్పందం కుదిరింది. ఆయా కంపెనీలు పెట్టబోతున్న పెట్టుబడుల విలువ ఎంతో తెలుసా%ౌా%? అక్షరాలా.. 11లక్షల 91 వేల 972 కోట్ల రూపాయలు. ఈ పెట్టుబడుల ద్వారా 13లక్షల 32వేల 445 మందికి ఉపాధి లభించబోతోంది. వాస్తవానికి శుక్రవారం (నవంబర్ 14) నుంచి %జ××% సదస్సు. కానీ.. ఒకరోజు ముందే.. అంటే గురువారమే రూ. 3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. శుక్రవారం ఒక్కరోజే 365 కంపెనీలతో 8లక్షల 26 వేల 668 కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం అవగాహనా ఒప్పందాలు చేసుకుంది ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 41 ఒప్పందాలు జరగ్గా, మంత్రుల ఆధ్వర్యంలో మరో 324 ఒప్పందాలు కుదిరాయి. మంత్రి నారా లోకేశ్ లక్షా 38 వేల 752 కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు చేసుకోగా.. మిగిలిన మంత్రులు కూడా భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకున్నారు. వీటి ద్వారా 12 లక్షల మందికి పైగా ఉపాధి లభిస్తుంది. గురువారం, శుక్రవారం జరిగిన ఒప్పందాల్లో మొత్తం ఏడు రంగాల్లో పెట్టుబడులు వచ్చాయి. అత్యధికంగా వాణిజ్యం, పరిశ్రమల రంగంలో 121 ఒప్పందాలు జరిగాయి. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో 95 ఒప్పందాలు.. విద్యుత్ రంగంలో 44 ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్ రంగంలో రాబోతోన్న 5లక్షల 11వేల 502 కోట్ల పెట్టుబడులతో 2లక్షల 45వేల 222 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి. ఐఅండ్ఐ విభాగంలో 2 లక్షల 5 వేల 8 కోట్ల పెటుబడులతో 3 లక్షల 5 వేల 574 మందికి ఉద్యోగాలు వస్తాయి. %జ=ణూ%లో 50 వేల 511 కోట్ల పెట్టుబడులతో 42వేల 225 మందికి ఉద్యోగాలు.. మున్సిపల్‌శాఖలో 4వేల 944 కోట్ల పెట్టుబడులతో 12 వేల 150 మందికి ఉద్యోగాలు.. ఫుడ్ ప్రాసెసింగ్‌లో 13 వేల 9 కోట్ల పెట్టుబడులతో 47 వేల 390 మందికి ఉద్యోగాలు.. పరిశ్రమలు మరియు వాణిజ్యంలో 2లక్షల 68వేల 248 కోట్ల పెట్టుబడులతో 4లక్షల 23వేల 869 మందికి ఉద్యోగాలు.. %×.ు%లో లక్షా 38వేల 752 కోట్ల పెట్టుబడులతో 2లక్షల 56వేల 15 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి. లక్షా పది వేల కోట్లతో వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో రిలయన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. రెండు లక్షల 16 కోట్ల పెట్టుబడులకు బ్రూక్‌ఫీల్డ్ ఒప్పందం చేసుకుంది. వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటుతో పాటు లక్షా 10 వేల కోట్లతో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకొచ్చింది. పోర్టులు, లాజిస్టిక్స్, పునరుత్పాదక విద్యుత్తు రంగాల్లో అదానీ సంస్థ ఇప్పటికే 40 వేల కోట్ల పెట్టుబడి పెట్టింది. లక్ష ఉద్యోగాలు కల్పించింది. రాబోయే పదేళ్లలో పోర్టులు, డేటా సెంటర్, సిమెంట్ రంగాల్లో మరో లక్ష కోట్ల పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నట్టు అదానీ సంస్థ ప్రకటించింది. విమానయాన రంగంలోనూ లక్షా 91వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తిరుపతి, శ్రీసత్యసాయి జిల్లాల్లో స్పేస్‌సిటీతో పాటు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్‌సిటీకి వర్చువల్‌గా చంద్రబాబు శంకుస్థాపన చేశారు. స్పేస్ సిటీలో వచ్చే పదేళ్లలో 25 వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఓర్వకల్లులో 300 ఎకరాల్లో ఏర్పాటు చేసే డ్రోన్‌సిటీలో అధునాతన తయారీ పార్కులు, టెస్టింగ్, సర్టిఫికేషన్ ద్వారా 25 వేల మందికి శిక్షణ అందించబోతోంది ప్రభుత్వం. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి లభిస్తుంది. ఏఎం గ్రీన్ మెటల్స్ %ఱ% మెటీరియల్స్ 40 వేల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడలో గ్రీన్ అల్యూమినియం కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తుందీ సంస్థ. మరో పది వేల కోట్లతో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో సెకండ్ జనరేషన్ ఇథనాల్ బయో రిఫైనరీ పరిశ్రమలు పెట్టేందుకు ఈ సంస్థ సిద్ధమైంది. రిలయన్స్, టాటా పవర్, ఎస్సార్ రెన్యువబుల్స్, జీఎంఆర్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, ఎకోరెన్ ఎనర్జీ వంటి దిగ్గజ సంస్థలతో భారీ ఒప్పందాలు కుదిరాయి. గోద్రెజ్ ఆగ్రో వెట్.. 70 కోట్లతో పాడి పరిశ్రమ విస్తరణ, ఆయిల్‌పామ్ రైతులకు మేలు చేసేలా రాష్ట్రంలో ఐదు సమాధాన్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతోంది. సిప్సా టెక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ 11 వందల 40 కోట్లతో తిరుపతికి దగ్గరలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 15 వందల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభం ఈ సంస్థ లక్ష్యం. ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో సంస్థలు ఏపీకి క్యూ కట్టాయి. వాటిల్లో చాలా సంస్థలు రెండు నుంచి మూడేళ్లలో మొదటి దశ పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇవన్నీ కార్యరూపం దాల్చితే.. ఎన్నికల్లో చెప్పిన సంపద సృష్టి, 20లక్షల ఉద్యోగాల లక్ష్యం నెరవేరినట్టేనని ప్రభుత్వం భావిస్తోంది.

**అమరావతి, నవంబర్ 8 :**
ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థుల తరపున ప్రచారం చేయబోతున్నారు. బీహార్‌లో 243 నియోజకవర్గాలకు రెండు దశల్లో జరుగుతున్న ఎన్నికల్లో మొదటి దశ నవంబర్ 6న పూర్తి అయ్యింది. రెండో దశలో 122 నియోజకవర్గాలకు పోలింగ్ నవంబర్ 11న జరగనుంది. తొమ్మిదో తేదీ అంటే ఆదివారం సాయంత్రం ప్రచారం ముగుస్తుంది. ఈ సమయంలో నారా లోకేష్ చివరి రెండు రోజులు బీహార్ లో ప్రచారంచేయాలనిఆదేశించారు.

# ఉద్యోగాలకు ముప్పులేదు

(మొదటి పేజీ (తరువాయి))

అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు విధాలుగా ముందుకెళ్తోంది. పునఃనైపుణ్యం, పునర్నిర్వచించడం , పునఃఊహించడం ( అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నాం. ఇందుకోసం ప్రత్యేకంగా 'నైపుణ్యం' అనే ప్లాట్‌ఫామ్‌ను కూడా రూపొందించాం" అని వివరించారు. ఐటీ రంగం ద్వారానే పారిశ్రామికవేత్తలు వేగంగా అభివృద్ధి సాధిస్తారని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని వ్యాపారవేత్తల ఆదాయాన్ని గణనీయంగా పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. "నెలకు రూ.50 వేలు సంపాదించే వ్యాపారవేత్త రూ.లక్ష సంపాదించేలా, రూ.5 లక్షలు సంపాదిస్తుంటే దానిని రూ.25 లక్షలకు పెంచేలా ప్రోత్సహిస్తాం. ఇలా చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చగలుగుతాం" అని ఆయన అన్నారు. రాష్ట్రంలోని వ్యాపారవేత్తలతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం ఉత్సాహంగా ఉందని, అవసరమైన నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని లోకేశ్ హామీ ఇచ్చారు.

# జెరెమీ జుర్గెన్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ



**విశాఖపట్నం, నవంబర్ 15 :**
ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం - డబ్ల్యూఈఎఫ్) సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు. "ఈ సవాలును అధిగమించడానికి మాకు ఒక గొప్ప అవకాశం ఉంది. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 70 శాతం మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ కోర్సుల్లోనే ఉన్నారు. ఈ మానవ వనరులను సద్వినియోగం చేసుకొని, స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారుచేస్తాం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల సైబర్ నిపుణుల కొరతను తీర్చడంలో మా వంతు పాత్ర పోషిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చమురు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్‌సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకరించాలని, ముఖ్యంగా డబ్ల్యూఈఎఫ్ అభివృద్ధి చేసిన 'స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్'ను ప్రయోగాత్మకంగా అమలు చేసి, నిపుణులైన మానవ వనరులను ప్రోత్సహించాలని కోరారు. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, దీని విజయానికి భాగస్వాముల సహకారం అత్యంత కీలకమని లోకేశ్ అన్నారు. ఈ ప్రయాణంలో కేవలం ఆర్థికంగానే కాకుండా, మేధోపరంగా, కార్యనిర్వహణ పరంగా కూడా సంస్థాపక భాగస్వాములుగా చేరాలని జెరెమీని ఆహ్వానించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై జెరెమీ జుర్గెన్స్ సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తమ 'మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లీన్ ఎనర్జీ ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్ ' కార్యక్రమం ద్వారా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, 'ఎనర్జీ లెర్నింగ్ ప్రోగ్రాం' ద్వారా యువతలో నైపుణ్యాలను పెంచుతామని తెలిపారు. సైబర్‌సెక్యూరిటీపై తమ సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, ఏపీ ప్రభుత్వానికి అవసరమైన సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

# ఏపీ ఇంధన రంగంలో కొత్త శకం.. ఇంధన రంగానికి సైబర్ కవచం

**అమరావతి, నవంబర్ 15 :**
ఇంధన భద్రత, సైబర్ రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యుత్ వ్యవస్థలను పటిష్ఠం చేయడంతో పాటు, వాటికి సైబర్ దాడుల నుంచి రక్షణ కల్పించడమే లక్ష్యంగా 'సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్' (%జజుజ=జ%) ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. విశాఖపట్నంలో శనివారం జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) మధ్య ఈ కీలక ఒప్పందం కుదిరింది. ఈ కేంద్రం ఏర్పాటు ద్వారా ఇంధన రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, సైబర్ భద్రతా ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఇంధన రంగంలో సాంకేతికత వినియోగం ఎంత ముఖ్యమో, సైబర్ రక్షణ కూడా అంతే కీలకమని ఉద్ఘాటించారు. "ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ వైపు చూస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. అయితే, విద్యుత్‌ను ఉత్పత్తి చేయడమే కాదు, దానిని ప్రజలకు అతి తక్కువ వ్యయంతో, సురక్షితంగా అందించడం కూడా ప్రభుత్వ బాధ్యత. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక టెక్నాలజీలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలను గణనీయంగా తగ్గించాలి. అప్పుడే ఈ రంగంలో సుస్థిరత సాధ్యమవుతుంది" అని ఆయన వివరించారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ప్రతి రంగానికి విద్యుత్ అత్యవసరమని, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వికేంద్రీకృత ఉత్పత్తి విధానాలపై దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. "ఎక్కడికక్కడే విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. తద్వారా ట్రాన్స్‌మిషన్ నష్టాలను తగ్గించి, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చవచ్చు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద రాష్ట్రంలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి వినియోగాన్ని పెంచిన అనుభవం మాకుంది. ఇప్పుడు అదే స్ఫూర్తితో, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఇంధన వ్యవస్థలను తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు డబ్ల్యూఈఎఫ్ ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోందన్నారు. "విశాఖకు 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్‌ను తీసుకురావాలన్న మా కల సాకారమైంది. అయితే, ఇలాంటి డేటా సెంటర్లకు నిరంతరాయంగా, తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించడం ఒక పెద్ద సవాలు. అధిక ధరలకు విద్యుత్‌ను అందిస్తే పెట్టుబడులపై ప్రభావం పడుతుంది. అందుకే సీఎం చంద్రబాబు ఆధునిక టెక్నాలజీతో తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించారు. ఈ రోజు ఏర్పాటు చేస్తున్న సైబర్ రెజిలియన్స్ సెంటర్, మన విద్యుత్ వ్యవస్థలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది" అని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఈ తరుణంలో మన విద్యుత్ గ్రిడ్లు, వ్యవస్థల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్ మాట్లాడుతూ, ఏపీ ప్రభుత్వ ముందుచూపును ప్రశంసించారు. "ఏఐ వంటి సాంకేతిక విప్లవం చోటుచేసుకుంటున్న ఈ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అనేది అత్యంత కీలకమైన అంశం. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకోవడం అభినందనీయం. భారత్‌లో ఇంధన రంగంలో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయి. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఇలాంటి భద్రతా కేంద్రాలు ఎంతో అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తదితరులు పాల్గొన్నారు............
..................................................

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధుల మళ్లింపునకు నిరసనగా 20న ధర్నా

**యాడికి, నవంబర్ 15 :**
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధుల మళ్లీంపుపై కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 20న ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం సిఐటియు నాయకులు యాడికి ఎంపిటిఓ కార్యాలయం ఆవరణలో పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను మళ్లీంపు, ఇతర అవసరాలకు దారిమళ్లించడం విచారకరమన్నారు. దీన్ని నిరసిస్తూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ( సిఐటియు) ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నారు భవన, ఇతర నిర్మాణ కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ఇతర అవసరాలకు దారిమళ్లించడం తక్షణం ఆపాలని, వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి, కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకై జరగనున్న ఈ ధర్నాలో అధిక సంఖ్యలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు తమ ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోభవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పెద్దన్న, రామాంజనేయులు, వరలక్ష్మి, సిఐటియు నాయకులు ఉమా గౌడ్, మహాలక్ష్మి, బషీర్ అహ్మద్, మాయకుంట్ల మోహన్, కార్మికులు పాల్గొన్నారు.


సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం


సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

## వ్యక్తిగత పరిశుభ్రతే సమాజ పరిశుభ్రత

### ఆత్మకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం.. జెడ్పిసిఈఓ శివశంకర్..

**ఆత్మకూరు, నవంబర్ 15 :**
ఆత్మకూరు గ్రామ పంచాయతీలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు పంచాయతీలోని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జెడ్పిసిఈఓ శివశంకర్, డ్వామా పీడీ సలీం బాష తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత సమాజ పరిశుభ్రతపై జిల్లా అధికారులు అందరూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. స్కూల్ విద్యార్థులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు మరియు మండల గ్రామ స్థాయి అధికారులు అందరూ కలిసి సభా వేదిక వరకు ర్యాలీలో పాల్గొని వ్యక్తిగత పరిశుభ్రత – సమాజ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నినాదించారు. హ్యాండ్ వాష్ విధానం అంటే చేతులు 5 రకాలుగా ఏవిధంగా కడుక్కోవాలి అనే అంశంపై స్కూల్ విద్యార్థులు ద్వారా చేసి చూపించారు. అనంతరం గ్రామ పంచాయతీ వర్కర్స్ ను సత్కరించి వారికి మొక్కలు అంద జేశారు. ఈ సందర్భంగా డిపిఓ నాగరాజునాయుడు, జెడ్పిసిఈఓ శివశంకర్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత అనే థీమ్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపిడిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల ప్రజా ప్రతినిధులు మరియు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లతో కలిసి పాల్గొన్నారు.


పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన జిల్లా అధికారులు


స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధికారులు




ఆత్మకూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి హాజరైన ప్రజలు. మొక్కలు నాటుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

## వేమన పద్య పోటీల విజేతలకు బహుమతులు

**తాడిపత్రి, నవంబర్ 15:**
స్థానిక పప్పూరు రోడ్డులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌభాగ్య సింధు బాల కళ్యాణ ఆశ్రమములో నిర్వహించిన వేమన పద్య పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహుమతులను ప్రధానం చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో వేమన పద్య పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సౌభాగ్య సింధూ ట్రస్ట్ అధ్యక్షుడు తంగుటూరు చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జనప్రియ కవి ఏలూరు ఎంగన్న, ఏపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రఘురామి రెడ్డి, జూటూరు తులసి దాస్, పివి రవీంద్ర పోటిలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సౌభాగ్య సింధూ ట్రస్ట్ సభ్యులైనా ముగ్గురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి, కుమార్, హనుమంతు రెడ్డి, కిషోర్, ఆదిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సరుకులు అందిస్తున్న దృశ్యం

## విద్యార్థులకు నిత్యసురభి సాయం

**అనంతపురం రూరల్, నవంబర్ 15:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు బియ్యం ప్యాకెట, వాటర్ బాటిల్స్, బిస్కెట్లు, చాక్లెట్లు, అన్నదానం చేశారు. కోవూర్‌నగర్‌లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ, స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో ఉన్న 34 మంది విద్యార్థులకు చిల్డ్రన్స్ డేని పురస్కరించుకొని సహాయం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యలో విద్యార్థులు రాణిస్తే సకల సౌకర్యాలు తానంతట అవే వస్తాయని తెలిపారు. చిల్డ్రన్స్ డే సంతోషంగా చేసుకోవాలని, అలాగే చదువులో విద్యార్థులు రాణిస్తూ నిత్యం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణిని జివిస్ సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు విక్రమ్ , కార్యదర్శులు తాహిల్, అజయ్ ఓంకార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శ్రీమతి సౌదామణి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పరిరక్షిద్దాం

**పెద్దపప్పూరు, నవంబర్ 15:**


మొక్కలు నాటిస్తున్న ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసయ్య, అధ్యాపకుడు రాజేష్

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దపప్పూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్ ఆదేశాలు మేరకు ఇన్చార్జి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. నాటిన ప్రతి ఒక్క మొక్కను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసయ్య వివరించారు.

## పరిశుభ్రత పాటించటం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చు

### ఎంపిడిఓ తేజోష్ణ ..

**పామిడి, నవంబర్ 15:**
పరిశుభ్రత పాటించటం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. మండలంలోని గ్రామపంచాయతీల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన అనేక అనర్థాలకు దారితీస్తుందన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన ప్రదేశాల్లో సంచరిస్తున్న ఈగలు మనం భుజించే ఆహార పదార్థాలపై వాలటం కారణంగా రోగాలు సంభవించి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలియజేశారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించి మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకుంటూ సంతోషంగా జీవించాలని కోరారు. అంతకుముందు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ చేపట్టి పరిసరాల పరిశుభ్రత ప్రతిపౌరుడి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, టిడిపి కన్వీనర్ బొమ్మా మోహన్, గ్రామపంచాయతీ, సచివాలయాల ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

## నేడు శ్రీ ఆలూరు కోన రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

**తాడిపత్రి, నవంబర్ 15:**
స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశీలు ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ ఆలూరు కోన శ్రీరంగనాథ స్వామి వారి దివ్య క్షేత్రము నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శేష తల్ప రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవము నిర్వహిస్తున్నారు. భగవద్భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామివారి కళ్యాణం వీక్షించి శ్రీవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి, అన్న ప్రసాదము భుజించి శ్రీ రంగనాథ స్వామి వారి కృపా కరుణ కటాక్ష వీక్షణములు పొందవలసినదిగా ఆలయ కమిటీ విజ్ఞప్తి చేశారు.


శ్రీ ఆలూరు కోన శ్రీరంగనాథ స్వామి

## త్రినేత్రుడి అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి




పట్టు పంచ, తలపాగాతో దర్శనమిచ్చిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి త్రినేత్రుడి అలంకరణలో స్వామి

**తాడిపత్రి, నవంబర్ 15:**
దక్షిణ కాశీగా పిలువబడుతున్న చారిత్రాత్మక శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీకమాసం ఉత్సవాలలో భాగంగా 25వ రోజన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి త్రినేత్రుడు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారికి క్షీరాభిషేకం ప్రత్యేక అభిషేకాలు గావించిన అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి పట్టు పంచతో అలంకరించి, తలపాగా చుట్టి, ప్రత్యేక పుష్పాలతో అలంకరణచేసి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు.

## టిడిపి కార్యకర్తలతో సమావేశం

### గుత్తి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్..


సమావేశంలో మాట్లాడుతున్న గుమ్మలూరు ఈశ్వర్

**గుత్తి, నవంబర్ 15:**
పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం కుమారుడు గుత్తి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ టీడీపీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అందరు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఇప్పటినుండే అందరు కలసికట్టుగా ఉండి మన అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు, మనలో మనకు ఎన్నివున్నా ఎన్నికల సమయానికి అందరు కలసి కట్టుగా ఉండి మన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు.. ఈ కార్యక్రమం లో గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు


గుమ్మలూరు ఈశ్వర సన్మానిస్తున్న టిడిపి నాయకుడు

## మన సంస్కృతి సంప్రదాయాలను మరువకూడదు

### పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద కార్తీక వనభోజనాలు.. ఎమ్మెల్యే సునీత..

**ఆత్మకూరు, నవంబర్ 15:**
నేటి ఆధునిక కాలంలో మన సంస్కృతి సాంప్రదాయాలు, పండుగలను మరువకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండల అధికారుల ఆధ్వర్యంలో పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద జరిగిన కార్తీక వనభోజన మహోత్సవం శనివారం నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎమ్మార్వో విజయ కుమారి ఇతర ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులు, మార్కెట్ యార్డు సభ్యులు, మహిళలతో కలిసి ఉసిరి చెట్టు నాటి పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు, నాయకులు, మహిళలతో కలసి ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే సునీత బహుమతులు అందజేశారు. అధికారులు, వంట వారితో కలసి వంటల తయారీలో పాల్గొన్నారు. అతర్వాత అంతా కలిసి సామూహిక వన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ చాలా మంది నేటి ఆధునిక కాలంలో మన సాంప్రదాయాలను, సంస్కృతిని విస్మరిస్తున్నారన్నారు. అసలు కార్తీక మాసంలో ఇలాంటి వన మహోత్సవాలు నిర్వహిస్తారని చాలా మంది నేటి తరం వారికి తెలియదన్నారు. అధికారులు ఇలాంటి వాటిని గుర్తు చేస్తూ ఈకార్యక్రమాన్ని నిర్వహించారని, వారిని ప్రత్యేకంగా అభినందించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన గ్రామాల్లో ఐక్యత ఏర్పడుతుందన్నారు. మనకున్న ఇబ్బందులన్నీ మర్చిపోయి అంతా ఒక చోట చేరి వన భోజనం చేస్తే మానసిక సంతోషం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమం చివరిలో ఎమ్మెల్యే పరిటాల సునీతను ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సునీత


ఉసిరిక చెట్టు నాటడానికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సునీత




కార్తీక వనభోజనంలో అధికారులు స్థానిక నాయకులతో ఎమ్మెల్యే సునీత. వంటల తయారీలో పాల్గొన్న ఎమ్మెల్యే

# వైఎస్ఆర్సిపి నాయకులకు పరామర్శ

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి..

**బత్తలపల్లి, నవంబర్ 15:**
మండల కేంద్రం లో శనివారం పలు గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్ఆర్సిపి నాయకులను పరామర్శించారు. ముందుగా ఉప్పర్లపల్లి గ్రామంలో వైఎస్సార్సీపీ యూత్ విభాగం మండల అధ్యక్షులు కొట్టం శేఖర్ అనారోగ్యంతో బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ ఇంటి వద్ద ఉంటున్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన దేవిరెడ్డి విజయ్కుమార్రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురంలో చికిత్సలు పొందుతూ ఇంటి వద్ద ఉంటున్నారు. వీరు ఇరువురినీ వారి ఇంటి వద్దకు వెళ్లి వారితో యోగక్షేమాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆనంతరం సూర్య చంద్రాపురం గ్రామానికి చేరుకుని అక్కడ సాకే లక్ష్మీనారాయణ అనార్యోగంతో బాదపడుతుండగా ఆయనను పరామర్శించారు. అదేవిధంగా దంపెట్ల, సూర్యచంద్రాపురం గ్రామానికి చెందిన రైతులు తమ భూములను టీడీపీ నాయకుల ప్రొద్బలంతో ఆక్రమించుకుంటూ తమపైనే దౌర్జన్యం చేస్తున్నారని వివరించారు. మీ భూములు ఎక్కడికి పోవు, నేను అండగా ఉంటాను అని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా మహేష్, నియోజకవర్గ కల్చరల్ విభాగం అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారి,మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, వైస్ ఎంపీపీ వెంగళరెడ్డి, సర్పంచు చల్లా కరుణాకర్ నాయుడు, మాజీ సర్పంచు లింగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు బ్యాల్ల పెద్దయ్య, వైఎస్సార్సీపీ నాయకులు చెన్నారెడ్డి, రమణారెడ్డి, ఈశ్వరయ్య, ఆదిశేషయ్య, ఓబులయ్య, శేఖర్, గుర్రప్ప, సూర్యచంద్రాపురంలో ఆదినారాయణ, రవీంద్రనాయుడు, వెంకటపతి. మంజుల రమణ, ఆజయ్,బోయ సాంబశివ, రాంబూపాల్రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.



యూత్ విభాగం మండల అధ్యక్షుడుని పరామర్శిస్తున్న కేతిరెడ్డి





దేవిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి, సాకే లక్ష్మీనారాయణను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి



విద్యార్థులతో చేతులు శుభ్రం చేయిస్తున్న ఎంఈఓ సివిస్ నాయుడు, హెచ్ఎం చిత్రలింగప్ప

# ఆరోగ్యమే మహాభాగ్యం

### పరిశుభ్రత పాటించటం ద్వారా ఆరోగ్యంగా జీవంచవచ్చు .. ఎంఈఓ సివిస్ నాయుడు..

**అగళి, నవంబర్ 15:**
పరిశుభ్రతనుపాటించటం ద్వారనే ఆరోగ్యంగా జీవంచవచ్చని ఎంఈఓ సివిస్ నాయుడు పేర్కొన్నారు. మండలంలోని గ్రామపంచాయతీల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చిత్రలింగప్ప ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం వ్యక్తిగత,సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సివిస్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాబాగ్యం అన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన అనేక అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన ప్రదేశాల్లో సంచరిస్తున్న ఈగలు మనం భుజించే ఆహార పదార్థాలపై వాలటం కారణంగా రోగాలు సంభవించి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ నిత్య కృత్యాల అనంతరం చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటూ సంతోషంగా జీవించాలని కోరారు. అంతకుముందు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ చేపట్టి పరిసరాల పరిశుభ్రత ప్రతిపౌరుడి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు,తదితర సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, నాయకులు

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### వైకాపా నాయకులు..

**తనకల్లు, నవంబర్ 15:**
తనకల్లు మండల పరిధిలోని దిగువ తొట్లపల్లి పంచాయతీ ముల్లోలపల్లి గ్రామంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశాయి సంజీవరెడ్డి, బుగిడే బీరప్ప, బుగిడే సూరి,సర్పంచ్ రామచంద్రారెడ్డి ,ఎంపీటీసీ హేమశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొండకమర్ల ముస్తఫా, వార్డ్ మెంబర్ బి వెంకటరమణ, అమీర్, తుమ్మలప్ప, బి నాగేష్, బి నాగేంద్ర, భాను ప్రకాష్, , కె వెంకటరమణ శేఖర ,బి రాజేష్, శేషాద్రి, వేణు గోపాల్ ,కే మల్లికార్జున ,కాంతమ్మ ,బి రవి, సూరి ,రాజు ,నాగేష్, సిద్ధమ్మ, రమాదేవి నాగార్జున ఎం చంద్ర నరసింహులు వేమన్న ఆదినారాయణమ్మ వెంకటలక్ష్మి నాగార్జున శ్రీనాథ కాంతమ్మ రవి సూరి రాజు కర్ణ శ్రీనివాసులు నారాయణమ్మ భవాని నారాయణమ్మ అనిల్ రామానుజులు మండ్లిపల్లి మాధవరెడ్డి పోరెడ్డి హరినాథ్ రెడ్డి నరేంద్ర సూర్యనారాయణ తాహిర్ శ్రీరాములు భయ్యా రెడ్డి రమేష్ నాయక్ అబ్దుల్ రసూల్ రెడ్డప్ప రెడ్డి విశ్వనాథరెడ్డి ఈశ్వర్ రెడ్డి మండ్లిపల్లి గంగాధర్ వేణు నరసింహులు మరలాలపల్లి ఆది రమణ నాయక్ చంద్ర నాయక్ శంకర్ రెడ్డి కుల్లాయప్ప యశ్వంత్ రెడ్డి యం బీ నరసింహులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు

# మద్దన్నగారిపల్లిలో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

**ముదిగుబ్బ, నవంబర్ 15:**
ముదిగుబ్బ మండలం మద్దన్నగారిపల్లి క్రాస్‌లో ఆదివారం భక్తి పారవశ్యంతో కళకళలాడింది. శ్రీ అయ్యప్ప స్వామి, మహాగణపతి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం దేవుని నామస్మరణ, మంత్రోచ్చారణలతో నిండిపోగా, భక్తుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గత రెండు రోజులుగా జరుగుతున్న మహోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమహవనాలు, అభిషేకాలు నిర్వహించారు. మూలవిరాట్ విగ్రహాలకు శాస్త్రోక్తంగా వివిధ రకాల అభిషేకాలు అనంత శ్రద్ధతో చేశారు. జలాధివాసం, స్వస్తి వాచనము, రుత్విక్ కరణము, కలశ స్థాపన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేదమంత్రాల నడుమ వైభవంగా సాగాయి.
ఈ యజ్ఞాది హోమాలను బ్రహ్మశ్రీ రఘునాథ శాస్త్రి బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముదిగుబ్బ మండలం నలుమూలల నుంచి వచ్చిన భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయం నిండా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. భక్తుల హారతులు, డప్పు%-%తాళాల నినాదాలు, సన్నాయి స్వరాలు వాతావరణానికే పవిత్రతను చేకూర్చాయి. విగ్రహాల ప్రతిష్ట అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా మంగళహారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేసి మహోత్సవాన్ని ముగించారు. స్థానిక గ్రామస్తులు, ధార్మిక సేవా దళాలు, సేవాసమితి సభ్యులు సదస్సులో పాల్గొన్న భక్తులకు సేవలు అందించారు. ప్రతిష్ట మహోత్సవం ఓ వేడుకలా, ఓ యాగంలా, ఓ ఆధ్యాత్మికోత్సవంగా మద్దన్నగారిపల్లి, పెద్దన్నగారిపల్లి, సిరగారిపల్లి, పైపేడు, కొండగట్టుపల్లి, ఏటిగడ్డి తండా భక్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.





అయ్యప్ప, మహాగణపతి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలు ప్రతిష్ఠించిన దృశ్యం

# జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నారాయణప్ప నియామకం

**అమరాపురం, నవంబర్ 15:**
వైఎస్ఆర్సీ.పీ. జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నారాయణప్పను నియమిస్తూ రాష్ట్ర వైయస్సార్ సి.పి. అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చినట్లు సత్యసాయి జిల్లా వైయస్సార్ సి.పి. ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వైయస్సార్ సిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణప్ప మాట్లాడుతూ రాష్ట్ర వైయస్సార్ సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి , జిల్లా ఉష శ్రీ చరణ్, రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం



అధ్యక్షులు సుధాకర్ బాబు మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలకప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతరాజు, మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ వీరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ సహాయ, సహకారాలు అందిస్తానని,ఆయన తెలిపారు.

# శ్రీ పంచగిరీశ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

**ముదిగుబ్బ, నవంబర్ 15:**
ముదిగుబ్బలోని శ్రీ పంచగిరీశ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నుంచి అయ్యప్ప మాలదారుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. అయ్యప్ప స్వామి పుట్టిన నక్షత్రం రోజు నుంచి ప్రారంభించే ఈ సేవను మొత్తం 61 రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆలయ సంప్రదాయంలో భాగమని ఆలయ చైర్మన్ సింగారెడ్డి తెలిపారు. ఇప్పటికే 19 సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం దేవాలయ ప్రత్యేకతగా మారిందని, ప్రతి ఏడాది భక్తులు మరింత సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ సేవలో భక్తి భావంతో ముందుకు వస్తున్న 21 మంది శాశ్వత దాతలు ఉన్నారని చైర్మన్ వెల్లడించారు. వీరు ప్రతి ఏడాది అయ్యప్ప మాలదారులు, శివ స్వాములు, భవాని స్వాములు స్వీకరించే అన్నప్రసాద వితరణలో భాగస్వాములవుతారన్నారు. ఈ ఏడాది మొదటి రోజు అన్నప్రసాద వితరణ సేవను మల్లెల నారాయణస్వామి కుటుంబం చేపట్టింది. అయ్యప్ప స్వాముల సేవలో పాల్గొన్నందుకు ఆలయ వర్గాలు వీరి కుటుంబాన్ని అభినందించగా అయ్యప్ప మాలదారులు ఆశీర్వదించారు. భక్తి పూర్వక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాలదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామి దివ్యదర్శనం పొందారు. భక్తుల సేవే దైవ సేవ అన్న తత్వంతో ఆలయ సమితి, దాతలు, సేవాదారులు కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం స్థానికంగా మహోన్నత సేవగా గుర్తింపు పొందుతోంది. ముందున్న రోజుల్లో మరింతమంది భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు ఆకాంక్షించారు



పూజలందుకున్న అయ్యప్ప స్వామి



శ్రీ పంచగిరి అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్న అయ్యప్పలు



ఆలయ చైర్మన్ సోమగట్టు సింగారెడ్డి

# దైవభక్తితోనే మానవ సన్మార్గం

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి..

**బత్తలపల్లి, నవంబర్ 15:**
ప్రతి మనిషి దైనందిన జీవితంలో దైవ కార్యానికి ప్రాముఖ్యత ఇవ్వాలని,దేవునిపై భక్తి పెరిగితే, మనిషి తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తాడు. భక్తి లేని జీవితం గాలిలో దీపం లాంటిది. అందుకే ప్రతి ఒక్కరూ దైవచింతనతో జీవించాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గంటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం, విగ్రహాప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి 41 రోజులు పూర్తి కావడంతో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యాక్రమానికి ఆయన హాజరయ్యారు. గ్రామ పెద్దలు, పండితులతో ఎదురెళ్లి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకుని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాను కేతిరెడ్డి నిర్వహించారు. సీతారామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కేతిరెడ్డిని పండితులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. అంతకుముందు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూణా కార్యక్రమాలను నిర్వహించారు. వేదపండితులు ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, నియోజకవర్గ కల్చరల్ విభాగం అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సర్పంచు ఆక్కిం దామోదర్, ఎంపీటీసీ సభ్యులు తప్పెట ఆంజనేయులు. కోటి నరేష్ కుమార్, వైఎస్సార్సీపీ నాయకులు సాంబశివ, జాంపుల చంద్రమోహన్, అప్పస్వామి, నాగభూషణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు మందల నరసింహుడు, బండి వీరనారప్ప, బిల్లే సూరీ, బోయ సాంబ, షాషు, షాషావలి , వెంకటరెడ్డి,చెన్నకృష్ణారెడ్డి. రాంభూపాల్రెడ్డి బ్యాల్ల పెద్దయ్య. కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

# క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్‌కి సన్మానం

### యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ ..

**రోళ్ల, నవంబర్ 15 :**
తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్‌గా మంజునాథ్‌ని ఎంపిక చేశారు. దీంతో హులీకుంట పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ మంజునాథ్ ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామక్రిష్ణ, యూడీలర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.



క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్‌ని సన్మానించిన నాయకులు

# డ్రోన్ వినియోగంపై అవగాహన కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి నాగరాజు..

**అగళి, నవంబర్ 15 :**
మండలంలోని మధుడి గ్రామానికి చెందిన శ్రీ కృష్ణ కిసాన్ డ్రోన్ రైతు మిత్ర గ్రూప్ సభ్యులకు పూర్తి ధర 9.8 లక్షలు, రైతు వాటా 2 లక్షలు, 7.84 లక్షలు సబ్సిడీ 80% కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద డ్రోన్ పంపిణి చేయడం జరిగినది,అందులో భాగంగా శనివారం మండలంలోని హెచ్డి హళ్లి పంచాయతీలో మండల టిడిపి నాయకులు ద్వారా ప్రారంభం చేసి, హెచ్డి హళ్లి తాండా గ్రామానికి సంబంధించిన రైతు కృష్ణా నాయక్ పొలంలో పండిస్తున్న గుమ్మడి పంటకు డ్రోన్ ద్వారా నానో లిక్విడ్ ఎరువులను పిచికారి చేయించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ రైతులకి డ్రోన్ 8-10 నిమిషాలలో ఎకరా పొలం ను 10 లీ. నీటితో పురుగు మందులు,నానో యూరియా,నానో డి ఏ పి, నానో కాంప్లెక్స్ వంటి ద్రవరూప ఎరువులని కూడా స్ప్రే చేస్తుందని, దాని మిగతా ఉపయోగాలు,ఎలా వాడాలి అని తెలిపి డ్రోన్ వాడటం ద్వారా తక్కువ ఖర్చుతో,తక్కువ నీటితో,తక్కువ సమయంలో పంట కి ఎక్కడ అవసరమో అక్కడ స్ప్రే చేసుకోవచ్చు అని తద్వారా పెట్టుబడి తగ్గించుకొని నాణ్యమైన అధిక దిగుబడి పొందవచ్చు అనే విషయాన్ని వివరించారు. డ్రోన్ స్ప్రేయింగ్ అవసరం అయిన రైతులు కెంచు యాదవ్ 96860 00704, చిక్కప్పయ్య 99664 63277 లను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి ఉమేష్ చెప్పారు,అలాగే మండల కన్వీనర్ తిప్పేస్వామి డ్రోన్ సబ్సిడీ ద్వారా ఇచ్చినందుకు రైతుల తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్ పి టి సి ఉమేష్,మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచు యాదవ్,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్,మాజీ ఎంపీపీ బసవరాజు,సీనియర్ నాయకులు కమ్మరి శివన్న,కోడిపల్లి రమేష్, టీ పొడి రాజన్న, బూతరాజు, గోవిందరాజు,యువ నాయకులు మంజు చరణ్,తదితర నాయకులు,రైతులు, రైతు సేవాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



గుమ్మడి పంటకు డ్రోన్ ద్వారా లిక్విడ్ ఎరువుల పిచికారిని ప్రారంభిస్తున్న నాయకులు



డ్రోన్‌తో పురుగుల మందు పిచికారి చేయించిన గుమ్మడి పంట

# నేడు పెద్దకోట్ల పెద్దమ్మకు జ్యోతుల మహోత్సవం

### కార్తీక మాసంలో ఏటా సంప్రదాయ పూజలు ..

**బత్తలపల్లి, నవంబర్ 15 :**
బత్తలపల్లిలోని వడ్డెర కాలనీలో కొలువైన పెద్దకోట్ల పెద్దమ్మకు ఆదివారం రాత్రి జ్యోతుల మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు గుడికట్లు శనివారం తెలిపారు. తాడిమర్రి మండలం పెద్దకోట్ల గ్రామంలోని పెద్దమ్మ దేవతలకు ప్రతి యేటా కార్తీక మాసంలో ఆ స్వామికాపులు జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కారణంగా పెద్దకోట్ల గ్రామం ముంపునకు గురికావడంతో గ్రామానికి చెందిన వందలాదిమంది కుటుంబాలు బత్తలపల్లికి వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. అదేవిధంగా వడ్డెర కాలనీలో పెద్దమ్మ, సుంకులమ్మ దేవాలయాలను అధునాతనంగా నిర్మించుకుని వేడుకలను ప్రతియేటా వైభవంగా నిర్వహించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసం నందు పెద్దమ్మ దేవతకు రాత్రివేళల్లో జంతుబలులు చేసి రక్తార్పణం చేస్తారు. ఈ ఏడాది గ్రామం సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలతో మెలగాలని కోరుకుంటూ బోనాలు పడుతున్నట్లు తెలిపారు. ఆలయాలను విద్యుత్ అలంకరణ చేశారు. ఈ సమావేశంలో పెద్దమ్మ గుడికట్లు, సుంకులమ్మ గుడికట్లు, కాలనీలోని పలువురు పెద్దలు పాల్గొన్నారు.





విశేష పూజలు అందుకుంటున్న సుంకులమ్మ మూలవిరాట్
విశేష పూజలు అందుకుంటున్న పెద్దమ్మతల్లి మూలవిరాట్

# ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర

**నల్లమాడ, నవంబర్ 15:**
నల్లమాడలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం వెనకవైపునున్న గడ్డిని తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తమ కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేసుకుంటున్నామని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ రఘునాథరెడ్డి, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ డైరెక్టర్ బుట్టి నాగభూషణం, పలువురు అధికారులు పాల్గొన్నారు.


ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయకులకు పరామర్శ
### మండల పార్టీ కన్వీనర్ నాగరాజు ..

**రోళ్ల, నవంబర్ 15 :**
మడకశిర మండలం కల్లుమర్రి పంచాయతీ గంతలపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిమ్మప్ప అనారోగ్యంతో హిందూపురం అమర్నాథ్ రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని అలాగే గంతలపల్లి వెంకటస్వామి అనారోగ్యంతో ముదిరెడ్డిపల్లి లో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని శనివారం మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు పరామర్శించారు.గంతలపల్లి ఆంజనేయులు 7వార్డు మెంబర్ జంగం రెడ్డి మాజీ సర్పంచ్ మల్లేగౌడ్ ఎల్లోటి రంగనాథ్ డీలర్ మధుసూదన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ నాయకులను పరామర్శించిన కన్వీనర్ నాగరాజు
ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయకుడిని పరామర్శించిన కన్వీనర్ నాగరాజు

# వైభవంగా శ్రీ మద్దెమ్మ శ్రీ నాగమ్మ దేవతలకు కార్తీకమాస పూజలు
### 17న లక్షద్వీపోసవం..

**అమరాపురం, నవంబర్ 15:**
మండల పరిధిలో తమడేపల్లి పంచాయితీ దేవగానపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ మద్దమ్మ, శ్రీ నాగమ్మ దేవతలకు కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన వివిధ రకాల పూజలు అర్చకులు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు మహా మంగళహారతి తీర్థప్రసాదాలు వచ్చిన భక్తాదులకు అందజేశారు. అన్నదానం నిర్వహించారు ఈనెల 17న. సోమవారం శ్రీ మద్దెమ్మ శ్రీ నాగమ్మ దేవతలకు ప్రత్యేకంగా లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ లక్షద్వీపోత్సవ కార్యక్రమానికి శ్రీ శ్రీ హనుమంత నాథ స్వామి కొరటి గెర మహాసంస్థానం మఠం ఏలేరాంపురం. కోరట గేర నియోజకవర్గం తుంకూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం. నుంచి కార్యక్రమానికి హాజరవుతారని శ్రీ మద్దెమ్మ, నాగమ్మ దేవి దేవస్థాన సేవ బివృద్ధి సమితి వారు తెలిపారు. లక్ష దీపోత్సవాల్లోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకోవాలని వారు కోరారు.



లక్ష దీపోత్సవం ముస్తాబవుతున్న శ్రీ మద్దెమ్మ శ్రీ నాగమ్మ దేవతలు





కంబదహాల్ లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం. విద్యార్థులకు పరిశుభ్రత గురించి వివరిస్తున్న దృశ్యం

# గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర పారిశుద్ధ్యం పనులు
### ఎంపీడీవో ప్రభావతి దేవి..

**పెద్దకడబూరు, నవంబర్ 15 :**
స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంతో పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో పారిశుద్ధ్యం నెలకొల్పుతామని ఎంపీడీవో ప్రభావతి దేవి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్, చిన్నతుంబళం, పెద్దకడబూరు గ్రామాలలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కంబదహాల్ లో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, టీడీపీ నాయకులు మల్దకల్, సచివాలయ సిబ్బంది గ్రామంలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. చిన్నతుంబళం గ్రామంలో టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ, టీడీపీ యువనేత శివ చీపురు పట్టి చెత్తాచెదారాన్ని ఊడ్చారు. పెద్దకడబూరు గ్రామంలో ఎంపీడీవో ప్రభావతి దేవి ఆధ్వర్యంలో ప్రధాన రహదారి వెంబడి చెత్తాచెదారాన్ని తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇళ్లలోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయవద్దని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు ఇళ్ల వద్దకే చెత్త కోసం వచ్చినప్పుడు చెత్త బండ్లలో వేయాలనానరు. అనంతరం స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం



చిన్నతుంబళంలో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న దృశ్యం. చిన్నతుంబళంలో చీపురు పట్టి పరిసరాలను ఊడుస్తున్న టీడీపీ నేతలు

# చిన్నకడబూరు గ్రామ టీడీపీ కమిటీ ఎంపిక
### గ్రామ అధ్యక్షులుగా కల్లు లక్ష్మన్న..

**పెద్దకడబూరు, నవంబర్ 15 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు టీడీపీ గ్రామ కమిటీని టీడీపీ అధిష్టానం ప్రకటించింది. టీడీపీ గ్రామ అధ్యక్షులుగా కల్లు లక్ష్మన్న, గ్రామ ఉపాధ్యక్షులుగా కోడిగుడ్ల లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శిగా గౌళ్ల హనుమంతరెడ్డి, గ్రామ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎన్. నాగరాజు, కంపాటి రామాంజనేయులు, గూని ఈరన్న నియమితులయ్యారు. గ్రామ కార్యదర్శులుగా గోనుమాను నల్లారెడ్డి, కోసిగి చిన్న భీమ్ రెడ్డి, గుండ్రాయి లక్ష్మన్న, గ్రామ కోశాధికారిగా కె. శివప్ప ఎంపికయ్యారు. అలాగే గ్రామ తెలుగు యువత అధ్యక్షులుగా కోడిగుడ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కల్లు హనుమయ్య, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులుగా గోనుమాను సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా కోసిగి ముద్ద రంగప్ప నియమితులయ్యారు. ఐ టీడీపీ గ్రామ అధ్యక్షులుగా వీర మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్, తెలుగు మహిళా గ్రామ అధ్యక్షులుగా గోనుమాను లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కలుగొట్ల లక్ష్మి, టీడీపీ రైతు విభాగం గ్రామ అధ్యక్షులుగా పెద్ద భీమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంపాటి లక్ష్మన్న ఎంపికయ్యారు. శనివారం చిన్నకడబూరు టీడీపీ గ్రామ కమిటీల సభ్యులు టీడీపీ మండల ఆర్గనైజింగ్ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న ఆధ్వర్యంలో మాధవరంలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరులు మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, మాధవరం మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి, రఘునాథ్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. తమపై నమ్మకంతో గ్రామ కమిటీలో సముచిత స్థానం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో టీడీపీ విజయానికి సైనికుల్లా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిన్నకడబూరు టీడీపీ అధ్యక్షులు కల్లు లక్ష్మన్న
ఉపాధ్యక్షులు కోడిగుడ్ల లక్ష్మన్న



మాధవరంలో చిన్నకడబూరు టీడీపీ గ్రామ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం.
చిన్నకడబూరు టీడీపీ గ్రామ కమిటీని సన్మానించిన దృశ్యం

# వైసీపీ ఆఫీసుపై దాడి హేయమైన చర్య
### జడ్పీటీసీ అనంతరాజు ..
### మండల కన్వీనర్ నరసింహరెడ్డి ..

**రోళ్ల, నవంబర్ 15 :**
హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ నాయకులు, ఎంఎల్ఏ బాలకృష్ణ ప్రోత్సహిస్తున్న రౌడీలతో దాడి చేయించటం బాధాకరమని జడ్పీటీసీ అనంతరాజు, మండల పార్టీ కన్వీనర్ నరసింహరెడ్డి అన్నారు. హిందూపురంలో వైసీపీ రోజు రో కు బలం పుంజుకొంటున్న తీరు చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ఇలా దాడులు చేసి భయాందోళన సృష్టిస్తున్నారని బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు తెలిపారు. సాక్షాత్తు హిందూపురం ఎంఎల్ఏ బాలకృష్ణ ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే ప్రజాస్వామ్యంలో , నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలని ఇలాంటివి ప్రోత్సహిస్తున్నారన్నారు. కేవలం హిందూపురం మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తం ఇదే తరహాలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్నారన్నారు. టీడీపీ నాయకులకు హెచ్చరిస్తున్నా , ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు , ప్రజలు మీరు అమలు పరుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలు చూస్తున్నారు , ఇలాంటి హేయమైన చర్యలు , దాడులు చేయడం మానుకోక పోతే భవిష్యత్తులో జిల్లా పార్టీ యంత్రాంగం ఏకమయ్యి ఎంఎల్ఏ ల అధికారం నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.




# హిందూపురం వైసీపీ ఆఫీసుపై దాడి హేయమైన చర్య
### బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు ..

**రోళ్ల, నవంబర్ 15 :**
హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ నాయకులు, ఎంఎల్ఏ బాలకృష్ణ ప్రోత్సహిస్తున్న రౌడీలతో దాడి చేయించటం బాధాకరమని బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు అన్నారు. హిందూపురంలో వైసీపీ రోజు రోజుకు బలం పుంజుకొంటున్న తీరు చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ఇలా దాడులు చేసి భయాందోళన సృష్టిస్తున్నారని బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు తెలిపారు. సాక్షాత్తు హిందూపురం ఎంఎల్ఏ బాలకృష్ణ ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే ప్రజాస్వామ్యంలో , నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలని ఇలాంటివి ప్రోత్సహిస్తున్నారన్నారు. కేవలం హిందూపురం మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తం ఇదే తరహాలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్నారన్నారు. టీడీపీ నాయకులకు హెచ్చరిస్తున్నా , ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు , ప్రజలు మీరు అమలు పరుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలు చూస్తున్నారు , ఇలాంటి హేయమైన చర్యలు , దాడులు చేయడం మానుకోక పోతే భవిష్యత్తులో జిల్లా పార్టీ యంత్రాంగం ఏకమయ్యి ఎంఎల్ఏ ల అధికార నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.



# 18న రాయలచెరువులో కార్తీక మహా దీపోత్సవం

**యాడికి, నవంబర్ 15 :**
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం గ్రామ భక్తుల ఆధ్వర్యంలో శ్రీ శివగంగ మాణిక్య సీతారామస్వామి , శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి మంగళవారం కార్తీక మాస శివరాత్రి పురస్కరించుకొని కార్తీక మహా దీపోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమమునకు విశిష్ట అతిథి విరాజానంద స్వామి , అచలానంద పీఠాధిపతి రానున్నట్లు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీపలక్ష్మి ఆరాధన సహస్ర దీపాలంకరణ సహస్ర లింగార్చన సేవ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నేటి బాలలు రేపటి యువభారతానికి ప్రగతి రథచక్రాలు

**ఆదోని, నవంబర్ 15,:**
నారాయణ పాఠశాలలో జరిగినటువంటి శనివారంబాలల దినవాన్ని ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం రమేష్ కుమార్ గారు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు అని పిల్లలు మన ప్రతిరూపాలు పిల్లలు మన ఆశాదీపాలు పిల్లలు మన ఇంటి కాంతులు మన ఆశలు పిల్లల ఆశయాలుగా మార్చవద్దు మన కోరికలు పిల్లల భవిష్యత్తుగా తీర్చిదిద్దోద్దు వారి ఆశలు ఆశయాలు కోరికలు కొంటె పనులు అన్నింటిని గౌరవిద్దాం అవసరమనుకుంటే మార్గ నిర్దేశం చేద్దాం నేటి బాలలు రేపటి పౌరులు అని కాకుండా నేటి బాలలు రేపటి యువ భారతానికి ప్రగతిరథ చక్రాలు అని గుర్తిద్దాం నెహ్రూ కు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు పిల్లలు నెహ్రూ ని చాచా నెహ్రు అని కూడా ప్రేమగా పిలిచేవారని భారత తపాలా శాఖ వారు ప్రతి సంవత్సరం నవంబర్ 14 న తపాలా బిల్లా ను విడుదల చేస్తుంది అని ఏటీఎం రమేష్ కుమార్ గారు తెలిపారు అధ్యక్షత వహించిన రెడ్డి గారు మాట్లాడుతూ బోసి నవ్వుల బుజ్జాయిలు మృదువైన లే లే తపు రేకులు అల్లరి ఆటలే వారి లోకం ఆకలి అమ్మే వారికి ముఖ్యం ప్రేమను పంచే విశాల దాతలు కుతంత్ర లేరుగని శాంతి పోతాలు రేపటి బావి బంగార పౌరులందరికీ బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు పిల్లలకు ముందుగా ఆట పాటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడంతో పాటు కేక్ కటింగ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




విజయం సాధించిన విద్యార్థులు



పాటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు . క్రీడల్లో పాల్గొన్న విద్యార్థినిలు

# సూగూరు మేజరు వెంబడి జేసీబీతో జంగిల్ క్లియరెన్స్

**పెద్దకడబూరు, నవంబర్ 15 :**
ఎల్లెల్సీ పరిధిలోని సూగూరు మేజర్ వెంబడి ఇరిగేషన్ అధికారులు జేసీపీతో శనివారం జంగిల్ క్లియరెన్స్ చేశారు. పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామం నుంచి మాలపల్లి గ్రామం వరకు సూగూరు మేజరు కాలువలోను, కాలువ వెంబడి పేరుకుపోయిన ముళ్ల కంపలను ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు ఓబులేష్ పీరా, ఖాజా, లస్కర్లు గులాం, అంజినయ్య జేసీపీతో తొలగించారు. రైతుల విజ్ఞప్తి మేరకు సూగూరు మేజర్ వెంబడి జంగిల్ క్లియరెన్స్ చేశామన్నారు.



పిచ్చి మొక్కలతో పేరుకుపోయిన సూగూరు మేజరు కాలువ



సూగూరు మేజరు కాలువలో జంగిల్ క్లియరెన్స్ చేయిస్తున్న ఇరిగేషన్ సిబ్బంది



రికార్డులు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ

## దువ్వూరు ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

**జడ్పీ సీఈవో ఓబులమ్మ ..**

**దువ్వూరు, నవంబర్ 15 :**
దువ్వూరు మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఈఓ ఓబులమ్మ సిబ్బంది హాజరు, పనులు చేసిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న పనుల తీరు,శానిటేషన్, త్రాగునీటి సరఫరా, గురించి ఎంపీడీవో సుబ్బారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వచ్చేది వేసవికాలం కావున మండలంలో ఎక్కడ త్రాగునీటి సమస్య ఉండకూడదని, మండలంలోని నీళ్ల ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి , డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, పరిపాలనాధికారి గోసుల వీరారెడ్డి , ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తున్న ధనుంజయుడు

## దువ్వూరు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జె. ధనుంజయుడు

**దువ్వూరు, నవంబర్ 15:**
దువ్వూరు మండల నూతన ఎస్ఐగా జె. ధనుంజయుడు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై దువ్వూరు మండలం కు వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న వినోద్ కుమార్ ను అన్నమయ్య జిల్లా కు బదిలీ చేశారు. దువ్వూరు మండల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచుతామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జూదం, మట్కా, వంటి వాటిపై దృష్టి పెడతామని, ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామని, తెలిపారు.



భూమిపూజ చేస్తున్న పూర్వ విద్యార్థులు

## భోజనశాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల వితరణ

**ముద్దనూరు, నవంబర్ 15:**
తాము చదివిన పాఠశాలలో భోజనశాల ఏర్పాటు చేసేందుకు పూర్వ విద్యార్థులు శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామంలో చిన్ననాటి నుండి తమకు విద్యను అందించి, మా చిన్ననాటి జ్ఞాపకాలు పదిలం చేసిన పాఠశాలకు, తమ వంతు సాయం చేయాలని దృక్పథంతో కొంతమంది పూర్వపు విద్యార్థులు, భోజన శాల నిర్మించేందుకు, శుక్రవారం సన్నాహాలు చేశారు. ఇందులో భాగంగా భూమి పూజ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు అన్నయ్య, నాగేశ్వర్ నాయక్, పాఠశాలప్రధాన ఉపాధ్యాయుడు రఘురామయ్య, ప్రతాప్ ఆచారి, వేణుగోపాల్, విశ్రాంత ఉపాధ్యాయుడు సంజీవప్ప, సర్వ శిక్షణ అభియాన్ ఏ ఎం ఓ విజయేందర్ , అందరూ సమిష్టిగాభూమి పూజ నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు.



వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న సీఐ దస్తగిరి

## మీ భద్రతే మీ కుటుంబానికి రక్ష

**సీఐ దస్తగిరి ..**

**ముద్దనూరు, నవంబర్ 15**
వాహన చోదకులు రహదారుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సీఐ దస్తగిరి అన్నారు. వాహనాన్ని సురక్షితంగా నడిపి ఇంటికి చేరితేనే,మీకు రక్ష, మీ కుటుంబానికి భద్రత అని సిఐ దస్తగిరి పేర్కొన్నారు. స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో రహదారుల భద్రత నియమ నిబంధనలపై సీఐ దస్తగిరి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులు ఖచ్చితంగా పాటించాలన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక

**బద్వేల్‌లో ప్రజా దర్బార్ ..**
**ప్రజల సమస్యలపై అర్జీల స్వీకరణ..**
**టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి..**

**బద్వేల్ నవంబర్ 15:**
ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కూటమి నాయకులు ప్రజా దర్బారు నిర్వహిస్తున్నారు. బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు, టీడీపీ ఇన్ చార్జ్ రితేష్ రెడ్డి, ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయనికి తరలివచ్చారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో రాసిఇచ్చి ఇంచార్జ్ రితేష్ రెడ్డి కి వివరించారు. అర్జీలను స్వీకరించిన రితిష్ రెడ్డి కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బారు కార్యక్రమాలు నిర్వహించబడుతుందని



అర్జీలు స్వీకరిస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి

తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షల నెరవేరుతున్నాయన్నారు. కార్యక్రమంలో అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, శివయ్య స్వామి ఇతర మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై అవగాహన

**ఎంపీడీవో జె.సుబ్బారెడ్డి..**

**దువ్వూరు, నవంబర్ 15 :**
స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర ర్యాలీలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రతపై మండలంలోని నీలాపురం గ్రామంలో ప్రజలకు, స్కూలు విద్యార్థులకు ఎంపీడీవో సుబ్బారెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువ ఉండకుండా మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు ప్రతి ఒక్కరూ మీ ఇంటి దగ్గరికి వచ్చే చెత్త బండిలో చెత్త వేయాలని ప్రజలకు సూచించారు.పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది, క్లాప్ మిత్ర వారు మరియు ప్రజలందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. "వ్యక్తిగత పరిశుభ్రత మరియు సామాజిక పరిశుభ్రత"పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామసభనిర్వహించి పారిశుద్ధ్య పై ప్రజలకు పలు సూచనలు



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె రామయ్య,డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మదనపల్లి కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురి అరెస్ట్

**డి.ఎస్.పి మహేంద్ర..**

**మదనపల్లె, నవంబర్ 15 :**
రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర మీడియాకు శనివారం సాయంత్రం తెలిపిన వివరాల మేరకు మదనపల్లి పట్టణం ఎస్బిఐ కాలనీ కేంద్రంగా గ్లోబల్ ఆసుపత్రి యజమాని, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు, ఆధ్వర్యంలో 15 మందితో కూడిన బృందం కిడ్నీ రాకెట్ లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించి, వారిలో ఆరుగురిని నిందితులను శనివారం సాయంత్రం అరెస్టు చేశామన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, ఆనందపురం మండలం, బొడ్డపాల్యానికి చెందిన సాడి కృష్ణ భార్య యమున 29,ని ఈనెల తొమ్మిదిన పథకం ప్రకారం కిడ్నీ రాకెట్ లోని ముఠా సభ్యులు మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది అన్నారు. అదే రోజే పతకం ప్రకారం డాక్టర్ల బృందం సిబ్బందితో కలిసి, యమునా తో పాటు మరొకరికి కిడ్నీ లను తొలగించి అమరచడం జరిగిందని చెప్పారు. ఒకరికి సక్సెస్ కాగా యమునా, ఆపరేషన్ వికటించి మృతి చెందడం జరిగిందని దర్యాప్తు తేలినట్లు డిఎస్పి మహేంద్ర పేర్కొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డి.ఎస్.పి మహేంద్ర

ఈ కేసులో డాక్టర్ ఆంజనేయులు, ఎటు బెంగళూరుకు చెందిన ఓ ముద్దాయి డాక్టర్, అలాగే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలు, కదిరి డయాలసిస్ మేనేజర్ మెహరాజ్, కిడ్నీ రాకెట్ లో కీలక పాత్ర పోషించిన విశాఖకు చెందిన పెళ్లి పద్మ,, కాకర్ల సత్య, యమునా ప్రియుడు సూరిబాబు లను అరెస్టు చేయగా, బెంగళూరు చెందిన కిడ్నీ రాకెట్ లో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పక్క ఆధారాలతో అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.

# ఇద్దరు మట్కా బీటర్ల అరెస్టు

**62000 నగదు, మట్కా చిట్కా స్వాధీనం..**

**గుత్తి నవంబర్ 15.**
గుత్తి పట్టణంలోని వేరువేరు ప్రాంతాల్లో మట్క నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 62,000 నగదు మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నట్లు గుత్తి సీఐ రామారావు తెలిపారు. శనివారం ఎందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఎస్సై సురేష్ మరియు సిబ్బంది సహాయంతో గుత్తి టౌన్ లోని అమృత టాకీస్ వెనకాల బహిరంగ ప్రదేశంలో మట్కా రాస్తున్ననగదాని శివ 37 సం, ముబారక్‌ను పట్టుకొని వారి వద్ద నుంచి 62 వేల రూపాయల డబ్బులను మట్కా చీటీలను సీజ్ చేసి కేసు నమోదు




పోలీసులకు పట్టుపడ్డ మట్కా బీటర్లు

చేశామన్నారు. ఆగస్టు చేసిన వారిని కోర్టుకు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమైండ్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు

# ఉల్లాస్ అక్షర ఆంధ్రపై వలంటీర్లకు శిక్షణ

**అమరాపురం, నవంబర్ 15:**
అమరాపురం మండల మహిళా సమాఖ్య భవనంలో ఏ.పి.ఎం ముత్యాలప్ప ఆధ్వర్యంలో "ఉల్లాస్ - అక్షర ఆంధ్ర" పై శిక్షణ కార్యక్రమంలో భాగంగా వాలంటర్లు, టీచర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. .ఈ సందర్భంగా వయోజన విద్య డివిజనల్ సూపెర్వైసర్ వి. వరప్రసాద్ మాట్లాడుతూ మండలం నందు ఈ సంవత్సరము 2000మంది నిరక్షరాసులను గుర్తించి,వారిని డి. ఆర్. డి. ఏ.మరియు డి. డబ్ల్యు. ఎం. ఏ.వారి సహకారంతో మార్చ్ -2026వరకు తరగతులు నిర్వహించడం,ఆ తరువాత మార్చ్ -2026లో ఎఫ్. ఎల్. ఎం. ఏ. టెస్ట్ నిర్వహించి, పాస్ అయిన వారిని అక్షరాసులుగా గుర్తించి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగునని తెలుపుతూ కేంద్రాల నిర్వహణ, వయోజనులకు బోధించే విధానం గురించి వాలంటీర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఏపీఎం ముత్యాలప్ప మాట్లాడుతూ చదువుకున్న యువత సేవాభావంతో వాలంటీర్ లుగా ముందుకువచ్చి మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి కృషిచేయాలని కోరారు.

వాలంటీర్ ల సహకారంతో మండలం లోని వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది మండలాన్ని అక్షరాస్యతలో అగ్రభాగాన



ఉల్లాస్ అక్షర ఆంధ్రపై వలంటీర్లకు శిక్షణ ఇస్తున్న డివిజనల్ సూపర్వైజర్ వి. వరప్రసాద్

నిలపాలని కోరడమైనది. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వయోజన విద్య పర్యవేక్షకులు వి వరప్రసాద్ ఏ.పీ.ఎం. ముత్యాలప్ప సి.సి. లు భాస్కర్, నాగరాజు, గోపాలకృష్ణ, వీరేష్, శ్రీనివాసులు అకౌంటెంట్ లు, అనిమేటర్ లు,ఉపాధిహామీ ఫీల్డ్‌అసిస్టెంట్స్, అక్షర ఆంధ్ర వాలంటీర్ లు పాల్గొన్నారు.





అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం. ఉల్లాస్ అక్షర ఆంధ్ర వాచకాలను అందుకున్న వలంటీర్లు, అనిమేటర్స్

## శుభకార్యంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మంచూరు

**బద్వేల్, నవంబర్ 15 :**
ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శ్రీనివాస రెడ్డి కుమార్తె వివాహ వేడుక గన్నవరం సాయి మిథాలీ కన్వెన్షన్ సెంటర్ హాల్లో వివాహ వేడుకలలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ,ఆప్కాబ్ చైర్మన్ ఏలూరు డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున,గుంటూరు డీసీసీబీ చైర్మన్ మల్లికార్జునరావు, కృష్ణాజిల్లా డీసీసీబీ చైర్మన్ రఘురాం, లతో పాల్గొన్నారు. వధూవరులైన ఉన్నతి, ప్రచేత్ ల వివాహ వేడుకలలో పాల్గొని కాబోవు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



నాయకులతో డీసీసీబీ చైర్మన్ మంచూరు



శుభకార్యంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మంచూరు , నాయకులు

## వ్యక్తిగత పరిసరాల శుభ్రత సమాజ పరిశుభ్రతకు దోహదం

**ముద్దనూరు, నవంబర్ 15:**
వ్యక్తిగత,పరిసరాల శుభ్రత సమాజ పరిశుభ్రతకు దోహదపడుతుందని మేజర్ పంచాయతీ ఈవో లక్ష్మి నరసింహులు పేర్కొన్నారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర, కార్యక్రమంపై శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాగంగా వివిధ శాఖ మండల అధికారులు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి వేరు చేయబడిన తడి, పొడి చెత్త గ్రామపంచాయతీ పారిశుధ్య నిర్వహణ కార్మికులకు అందజేయాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వలన ప్రజలు అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. అలాగే ఇంటి నుండి వేస్ట్ వాటర్ ను రోడ్లపై వదలకుండా ఇంటి వద్దనే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, అలాగే మొక్కలు నాటడం, సోలార్ విద్యుత్తు వినియోగం వంటి పద్ధతులపై సమావేశానికి విచ్చేసిన అధికారులు మహిళా గ్రూపు సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ఆవరణంలో అధికారులు డ్వాక్రా గ్రూపుల మహిళలు ఇంటి నుండి గ్రామాల వరకు పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొని గ్రామాలలో కాలుష్యరైతంగా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, ఏ పీ ఓ గంగయ్య, ఏపిఎం అపర్ణ, సిసి రామాంజనేయ రెడ్డి, ఎం ఆర్ సి కరి మునిసా, సచివాలయ పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు ఎస్ హెచ్ జి గ్రూపు మహిళలు పాల్గొన్నారు,



మాట్లాడుతున్న ఈవో లక్ష్మి నరసింహులు



మానవహారం ఏర్పాటు చేసిన దృశ్యం

## మండల భక్తులకు అయ్యప్ప కమిటీ అన్నదాన భాగ్యం

**నెలరోజులు మధ్యాహ్నం పూట నిత్య అన్నదానం ..**

**బత్తలపల్లి, నవంబర్ 15:**
బత్తలపల్లిలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాతల సహకారంతో డిశంబర్ 31వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి మాలదారులకు భిక్ష అందించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అయ్యప్ప ఆలయంలో గణపతి పూజ, అయ్యప్ప పూజ, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు గురుస్వామి శెట్టప్పస్వామి నిర్వహించారు. అనంతరం పలువురు మాలధారులు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సంఘం కమిటి సభ్యులు జక్కంపూటి పురుషోత్తం చౌదరి మాట్లాడుతూ నేటి నుంచి నెల రోజులు పాటు అయ్యప్ప ఆలయంలో మధ్యాహ్నం భిక్ష కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అయ్యప్పమాల దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం కావడంతో అయ్యప్ప మూలవిరాట్ను ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం కమిటీ గౌరవాధ్యక్షులు జక్కంపూటి సత్యనారాయణ, కమిటి మెంబర్లు అక్కిం ప్రతాప్, మదనాపు ఆదినారాయణ, అజయ్ చౌదరి, వెంకట చౌదరి. అన్వేష్, మదనాపు రాజశేఖర్, జొన్నలగడ్డ రంగానాయుడు,బొమ్మినేని రాము, కంద్యాల చిట్టి, చల్లా ఓబుల నాయుడు, యాపిల్ నాయుడు. ఐచర్ శ్రీనివాసులు, యంగముని, తిక్కస్వామితో పాటు అయ్యప్ప స్వామి మాలదారులు శివస్వాము ల మాలదారులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి మూలవిరాట్



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప మాలదారులు

# పశు వైద్యశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే కాకర్ల కృషి

## మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ..



**ఉదయగిరి(వరికుంటపాడు), నవంబర్ 15 :** వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో పశు వైద్యశాల ఏర్పాటుకు ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తున్న కలగానే మిగిలిందని కానీ ప్రస్తుత యువ నాయకులు శాసనసభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవతో పశు వైద్యశాల ప్రతిపాదనలు స్థానిక అధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని యువ నాయకులు, మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ అన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా వరికుంటపాడు మండలంలో ప్రతి ఒక్క కుటుంబం పాడి పరిశ్రమ, గొర్రెలు ,మేకలు, కోళ్లు తదితర జీవాల మీద ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. అయితే మండల కేంద్రం నుంచి సుమారు 15 నుంచి 25 కిలోమీటర్ల దూరం ఉండటం వలన పాడి పశువులకు జీవాలకు సరైన వైద్యం అందక పాడి రైతులు జీవాల పెంపకదారులు తీవ్రంగా నష్టపోతున్నారు అని తెలిపారు. దాంతో స్థానిక నాయకులు, యువ నాయకులు మారినేని రామకృష్ణ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పశు వైద్యశాల ఏర్పాటు ఆవశ్యకత యువ శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని వెళ్లడంతో వెంటనే జిల్లా అధికారులను ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించడంతో సంబంధిత అధికారులు స్పందించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ మొన్న జరిగినటువంటి అసెంబ్లీ సమావేశాల్లో పశు సంవర్ధక శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశించడంతో పశు వైద్యశాల ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. త్వరలోనే శాసనసభ్యులు కాకర్ల సురేష్ చొరవతో పశు వైద్యశాల మంజూరు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా అనేక గ్రామాల్లో పాడి రైతులకు జీవాల పెంపకం దారులకు ఎంతో ప్రయోజకంగా ఉంటుందని అన్నారు. ఈ పశు వైద్యశాల ఏర్పాటుకు కృషి చేస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు ప్రత్యేకంగా యువ నాయకులు మార్నేని రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.




శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం

## స్వామికి ప్రత్యేక పూజలు, దీపాలను వెలిగించిన మహిళలు..

**బెళుగుప్ప, నవంబర్ 15:** మండల కేంద్రమైన బెళుగుప్ప లో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక చివరి సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ సీతారామ లక్ష్మణ మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున ఆలయం వద్దకు చేరుకొని కార్తీకదీపంలో భాగంగా దీపాలను వెలిగించే స్వామికి మొక్కలు తీర్చుకున్నారు..

# బాధ్యతలు చేపట్టిన నల్లమాడ ఆసుపత్రి డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి



**నల్లమాడ, నవంబర్ 15:** నల్లమాడ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఈయన గతంలో మెడికల్ ఆఫీసర్‌గా వెంగళమ్మ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించారు. అక్కడి నుంచి తిరుపతిలో పీజీ పూర్తి చేసుకోగా నల్లమాడ ఆసుపత్రికి జనరల్ సర్జన్ గా జాయిన్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు సేవలందించిన అనుభవం ఉందన్నారు. జనరల్ సర్జన్ గా తొలి ఆసుపత్రి కావడంతో ప్రజలకు మరిన్ని సేవలు అందజేసే అవకాశం దక్కిందన్నారు. ప్రజలు ఎటువంటి అనారోగ్యం సోకిన ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించి చికిత్సలు పొందాలన్నారు. త్వరితగతిన వ్యాధులు తగ్గాలని ప్రైవేటు క్లినిక్లను ఆశ్రయించి వారిచ్చే అనవసరపు సూది మందులు వినియోగించకూడదన్నారు. నల్ల మాడలోని ప్రభుత్వాసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, పేదలకు సేవలు అందజేసేందుకు వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉంటుందన్నారు. కచ్చితంగా పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందజేస్తామని డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి వివరించారు.

# గాండ్ల శ్మశాన వాటిక అభివృద్ధికి సహకరించండి

**రామకుప్పం, నవంబర్ 15:** స్థానిక గాండ్ల స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలని ఆ సంఘం నేతలు కోరారు. గత రెండు రోజులుగా స్మశాన వాటికలో జెసిపి యంత్రం ద్వారా పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. దహన క్రియలకు బర్నింగ్ షెడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పహారి అసంపూర్ణంగా ఉన్నందున మరమ్మతులు చేసేందుకు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శ్మశాన వాటికలో త్రాగునీరు ఏర్పాటు, విద్యుత్ దీపాలంకరణ చేయాలని కోరారు.



శ్మశాన వాటికలో జెసిపి యంత్రం ద్వారా శుభ్రం చేస్తూన్న దృశ్యం

# రైతులను హడలెత్తించిన కొండచిలువ

**రామకుప్పం, నవంబర్ 15:** మండలంలోని కెంచన వల్ల పంచాయతీ రెడ్డి వానిపోడు గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం వారి కొండచిలువ రైతులను హడలెత్తించింది. అటవీ పరిసర ప్రాంతమైన రైతులు సాగు చేస్తున్న వరి పొలంలో భారీ కొండచిలువ ప్రత్యక్షమైంది. వరి పైరులో దాక్కున్న కొండచిలువ ను రైతులు చాకచక్యంగా పట్టుకొని సమీప అటవీ ప్రాంతంలో వదిలేశారు.



కొండచిలువను అటవీ ప్రాంతంకు తీసుకెళుతున్న స్థానిక రైతులు

# ఉదయగిరిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి

## మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్‌తో మంతనాలు.. సిఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల ..

**ఉదయగిరి, నవంబర్ 15** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్ సందర్భంగా మంత్రివర్యులు నారా లోకేష్ ను, అలాగే పరిశ్రమల అభివృద్ధి కార్యకలాపాలకు ప్రముఖమైన పాత్ర పోషిస్తున్న మంత్రి వర్యులు టీజీ భరత్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు అనేక కీలక సంస్కరణలను చేపట్టిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి,



మంత్రి టీజీ వెంకటేష్‌తో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



మంత్రి లోకేష్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

పారదర్శక పాలన, పరిశ్రమలకు అనుకూల విధానాలు, అతి తక్కువ సమయంలో అనుమతులు లభించే సింగిల్ విండో విధానం, అలాగే ప్రపంచ ప్రమాణాల మౌలిక వసతుల అభివృద్ధి వంటి చర్యల ఫలితంగా దేశ,విదేశాల నాటి అనేక అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే వేల కోట్లు రూపాయల విలువ చేసే పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయనే విషయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెల్లడించారు. ఈ పెట్టుబడుల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పరిశ్రమలు స్థాపించబడటం, ఉపాధి అవకాశాలు పెరగడం, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోకి రావడం, మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడటం వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ప్రోత్సాహం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల విస్తరణ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల పెంపు వంటి ముఖ్య అంశాలను ఎమ్మెల్యే మంత్రి వర్యులకు వివరించారు. ఉదయగిరి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని మంత్రులు నారా లోకేష్, టి.జి. భరత్ హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.



ముస్తాబైన బంగారమ్మ తల్లి ఆలయం. నవచండీ యాగానికి ఏర్పాట్లు

# నవచండీ యాగానికి విస్తృత ఏర్పాట్లు

## మూడు రోజులు ఉత్సవాలు..

**ఎల్ఎన్ పేట, నవంబర్ 15** లక్ష్మీనర్సుపేట గ్రామం లో వంశధార నదీ తీరాన వెలిసిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బంగారమ్మ తల్లి గ్రామ దేవత అమ్మవారి గుడి ఆవరణలో నవచండీ సహిత రాజ శ్యామలా యాగ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వపించన్నారు. కార్తీక మాస పర్వదినం సందర్భంగా ఈ నెల 16 వ తేదీ నుండి 18 వరకు నిర్వహించే ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వహకులు వైశ్యరాజు.చంద్రశేఖరరాజు, వైశ్యరాజు. పాండురంగనాధరాజు, వైశ్య రాజు.శ్రీనివాసరాజు తెలిపారు. వేదమూర్తులైన బ్రహ్మశ్రీ గోపినంబాళ.లక్ష్మణాచార్యులు ఆద్వర్యంలో లక్ష్మీనర్సు పేట గ్రామ పురోహితులు నాగవరపు క్రిష్ణ శర్మ పర్యవేక్షణలో



నవచండీ యాగానికి ఏర్పాట్లు



వనమాలి రామకృష్ణ శర్మ, బ్రహ్మశ్రీ జాడ.సతీష్ శర్మ, బ్రహ్మశ్రీ గోపి నాంబాళ శరత్ చంద్రాచార్యులు నేతృత్వంలో వేదపండితులచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు వీక్షించేందుకు గ్రామంలోని పలు కూడళ్లలో మైక్ సెట్లు ఏర్పాటు చేశారు. అలాగే యాగ నిర్వహణ ప్రాంతంలో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి యాగ మహోత్సవ కార్యక్రమాలు జయప్రదం చేయగలరని నిర్వాహకులు చంద్రశేఖర రాజు, పాండురంగనాధ రాజు కోరారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన జీవనం

**హిరమండలం, నవంబర్ 15** పరిసరాలు పరిశుభ్రత తో ఆరోగ్యకరమైన జీవనం సాగించడానికి దోహదపడుతుందని మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు. తిరుపతిరావు తెలిపారు. శనివారం హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. హిరమండలంలోఅవగాన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ టి సి బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలశాఖాధికారులు, వైద్యాధికారులు ఎ.గౌతమీ, పి.సాయికుమార్ ఆయుర్వేదవైద్యాదికారిణి రాధికా పిహెచ్ ఎన్- ఆదిలక్ష్మి, హెచ్ వి రోజా రమణి, హెచ్ ఎ గార రామారావు, విఎంవిరాజు, ఎం ఎల్ హెచ్ పి లు కవితపాణిగ్రహి, దేవిక, బి. జ్యోతి, ఎఎన్ఎం లు రామాబాయి, ఎల్. దమయంతి.బి. రత్న కుమారి ఆర్. రేవతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

## పుస్తక ప్రదర్శన..

**పాతపట్నం, నవంబర్ 15:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంవిశ్రాంత శాఖా గ్రంధాలయ అధికారి కాళ్ళ రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానసిక శాస్త్ర నిపుణులు డాక్టర్ జి.రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ గ్రంథాలయాలు విజ్ఞానానికి , వ్యక్తి వికాసం, పోటీ పరీక్షలకు, నవలలు ,ఆధ్యాత్మికత పెంపునకు దోహదపడుతాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకొని వారిభావి జీవితంలో పోటీ పరీక్షల్లోనూ నిత్యజీవితంలో విజయాలు సాధించాలని కోరారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన డాక్టర్ ఆర్ మల్లికార్జున రావు, విక్టరీ స్కూల్ డైరెక్టర్ బి. శంకర్ రావు మాట్లాడుతూ ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొని మీ యొక్క భావి జీవితాన్ని సరిదిద్దుకోవాలని కోరారు, మరొక అతిథి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వైకుంఠ రావు మాట్లాడుతూ చిరిగిన చొక్కా అయినా వేసుకో మంచి పుస్తకాన్ని కొనుక్కోమని విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక శాఖా గ్రంధాలయ అధికారిణి డి. సాయమ్మ మాట్లాడుతూ గ్రామ పెద్దలందరూ గ్రంథాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వచ్చిన అతిథులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయకులు గుడియా సోమేశ్వరరావు, బీడీసీ ప్రతినిధులు ప్రభాకర్ రావు, కోటేశ్వరరావు,పాఠకులు లక్ష్మి, మల్లేశు , తరుణ్,ప్రవీణ, పవిత్ర పాల్గొనగా విక్టరీ స్కూల్, గాయత్రి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఏపీ స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు.



గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు



పైప్‌లైన్ నుంచి లీకవుతున్న నీరు

# వృధాగా పోతున్న నీళ్లు ..

## నాలుగు రోజులుగా ఓవర్ హెడ్ ట్యాంకు పైప్ లైన్ లీకేజ్ ... అధికారులు స్పందించాలని కోరుతున్న ప్రజలు ..

**ఉదయగిరి(వరికుంటపాడు), నవంబర్ 15 :** వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నందు భూమిలోనికి వేసినటువంటి ఇనుప పైపులు ఎన్నో సంవత్సరాలు గడవటంతో తుప్పు పట్టి పైపులకు రంధ్రం పడి నీళ్లు వెదజల్లుతూ చిమ్ముతున్నాయి. ఎన్నో ఏళ్లుగా పంచాయతీలోని ప్రజలందరికీ నీళ్లు సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంక్ లీక్ అవుతున్న స్థానిక పాలకులు అధికారులు గత నాలుగు రోజులుగా నీరు వృధాగా పోతుండడంతో గ్రామంలోని పలు వీధులకు నీరు అందడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. అధికారులు స్పందించి పైపులను మరమ్మతులు చేపించాలని ప్రజలు కోరుతున్నారు. వృధాగా పోతున్నటువంటి నీళ్లను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ప్రజలు కోరుచున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి సురేష్ వివరణ కోరగా పైప్ లైన్ లీకేజీ దృష్టికి వచ్చిందని ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని వెంటనే మరమ్మతులు చేపిస్తారని అన్నారు.

# మురికినీటి కాలువ శుభ్రం చేయించిన బిజెపి నేత బద్రినాయక్

**రోళ్ల, నవంబర్ 15:** రోళ్ల వద్రహట్టి గ్రామంలో దుర్వాసన వెదజల్లుతున్న మురికినీటి కాలువలను శనివారం మండల బిజెపి అధ్యక్షులు బద్రినాయక్ శుభ్రం చేయించారు. కాలు లో మురికి నీరు నిల్వ ఉండి దుర్గంధం వేస్తోందన్నారు. అధికారులు శుభ్రపరచడానికి చర్యలు చేపట్టకపోవడంతో చుట్టుపక్కల అంగనవాడి కేంద్రం ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. విషయాన్ని పంచాయితీ కార్యదర్శి దృష్టికి విన్నవించుకొన్నా పట్టించుకోలేదన్నారు. ఈవిషయాన్నీ జిల్లా కార్యదర్శి నారాయణప్ప పలు సార్లు అధికారులు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. దీంతో తామే శుభ్రం చేయించామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బద్రీనాయక్ మండల జనరల్ సెక్రెటరీ హనుమంతప్ప పాల్గొన్నారు.



మురికి నీటిని శుభ్రపరచిన దృశ్యం

# నేడు శ్రీ ఆలూరు కోన రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

**తాడిపత్రి, నవంబర్ 15:** ఈనెల 16వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ ఆలూరు కోన శ్రీరంగనాథ స్వామి వారి దివ్య క్షేత్రము నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శేష తల్ప రంగనాథస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. భగవద్భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామివారి కళ్యాణం వీక్షించి శ్రీవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి, అన్న ప్రసాదము భుజించి శ్రీ రంగనాథ స్వామి వారి కృపా కరుణ కటాక్ష వీక్షణములు పొందవలసినదిగా ఆలయ కమిటీ వారు విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ ఆఫీసుపై దాడి హేయమైన చర్య

## వైయస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతారాజు. .



**అమరాపురం, నవంబర్ 15:** హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారీక కార్యాలయం పై టీడీపీ నాయకులు , ఎంఎల్ఏ బాలకృష్ణ ప్రోత్సహిస్తున్న రౌడీలతో దాడి చేయించటం బాధాకరమని వైయస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతారాజు అన్నారు. హిందూపురంలో వైసీపీ పార్టీ రోజు రోజుకు బలం పుంజుకొంటున్న తీరు చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ఇలా దాడులు చేసి భయాందోళన సృష్టిస్తున్నారన్నారు. ఎంఎల్ఏ బాలకృష్ణ ఇలాంటి వాటిని ప్రోత్సహించడం విచారకరమన్నారు. ప్రజాస్వామ్యంలో, నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలని ఇలాంటివి ప్రోత్సహిస్తున్నారన్నారు. కేవలం హిందూపురం మాత్రమే కాదు , రాష్ట్రం మొత్తం ఇదే తరహాలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు పరుస్తూ వస్తున్నారు , టీడీపీ నాయకులకు హెచ్చరిస్తున్నా , ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు , ప్రజలు మీరు అమలు పరుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలు చూస్తున్నారు , ఇలాంటి హేయమైన చర్యలు , దాడులు చేయడం మానుకోక పోతే భవిష్యత్తులో జిల్లా పార్టీ యంత్రాంగం ఏకమయ్యి ఎంఎల్ఏ ల అధికారం నివాసాలను ముట్టడిస్తామన్నారు.

# బలవంతంగా సీన్స్ చేయించారు



టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహరాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది.తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది. "నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో ప్రభాస్



ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు.జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.

# గ్లోబ్ ట్రోటర్ కోసం 6817 కిమీ..ప్రయాణం



రాజమౌళి,మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న గ్రోబ్ ట్రోటర్ మూవీ... దీని ఈవెంట్‌పై ప్రపంచవ్యాప్తంగా హైప్ నెలకొంది. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు చెందిన అభిమాని సునీల్ ఆవుల ఏకంగా 6817 కిలోమీటర్లు దాటి హైదరాబాద్ చేరుకోవడం సంచలనం సృష్టించింది. 12 గంటల విమాన ప్రయాణం చేసి రామోజీ ఫిల్మ్ సిటీలోని ఈవెంట్‌కు చేరుకున్న అతన్ని నెటిజన్లు అభినందిస్తున్నారు. కార్తికేయ కూడా "ఒక్క తెలుగోడు మాత్రమే ఫీల్ అయ్యే ఎమోషన్" అంటూ స్పందించాడు.టాలీవుడ్ మాత్రమే కాదు%ొ% ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్ దృష్టి ఇప్పుడు ఒక్క చోటే ఉంది. అదే గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్. రాజమౌళి%–%మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న %ూావీదీ%29 (వర్కింగ్ టైటిల్) సినిమా కారణంగా ఈవెంట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్‌తో గ్లోబల్ మార్కెట్‌లో దుమ్ముదులిపిన రాజమౌళి ఈసారి మహేశ్‌తో కలిసి హాలీవుడ్ రేంజ్‌లో సినిమా చేస్తున్నాడన్న టాక్ నెట్టింట మార్మోగుతోంది. ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో సాయంత్రం జరగనున్న ఈవెంట్‌లో టైటిల్, స్పెషల్ విజువల్స్, మహేశ్ లుక్ రిలీజ్ కానుండటంతో అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ కనిపిస్తోంది.ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరంలో ఉండే సునీల్ ఆవుల అనే మహేశ్ అభిమాని ఏకంగా 6817 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ చేరుకున్నాడు. 12 గంటల సుదీర్ఘ విమాన ప్రయాణం తర్వాత రామోజీ ఫిల్మ్ సిటీకి వచ్చిన సునీల్ తన ప్రయాణాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లను జతచేసాడు. గ్లోబల్ ఫ్యాన్ డెడికేషన్‌ను ఈ ఘటన నిరూపిస్తోంది. సునీల్ చేసిన ఈ ప్రయాణం చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. రాజమౌళి కుమారుడు కార్తికేయ కూడా దీనికి స్పందిస్తూ "ఒక్క తెలుగోడు మాత్రమే అర్థం చేసుకునే అసలైన ఎమోషన్%ొ% ఆకాశం కూడా హద్దు కాదు" అంటూ ట్వీట్ చేశాడు. తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఒక అభిమాని ఇలా విదేశం నుంచి స్పెషల్‌గా రావడం చాలా అరుదైన సంఘటనగా నెటిజన్లు భావిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఓ అభిమాని ఇలా ఖండాంతరాలు దాటి రావడం మొట్టమొదటి సారని, రాజమౌళి సినిమాలకి మాత్రమే లాంటి అరుదైన సంఘటనలు జరుగుతాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై అంచనాలు పీక్‌కి చేరాయి. మహేశ్‌బాబు లుక్ ఎలా ఉంటుందో? టైటిల్ ఏంటో?, రాజమౌళి ఏ స్థాయి విజువల్స్ చూపించబోతున్నాడో? అన్నదానికి సమాధానాలు మరికొన్ని గంటల్లోనే బయటకు రానున్నాయి. ఈ ఈవెంట్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. టైటిల్, మహేశ్ ఫస్ట్ లుక్ రివీల్ చేసిన తర్వాత ఆ వీడియోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తామని రాజమౌళి తాజాగా ట్వీట్ చేయడం సినీ ప్రియుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది.

# రాజమౌళి నుంచి చాలా నేర్చుకుంటున్న



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గురించిన ప్రతి అప్‌డేట్ వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారిపోతోంది. ఈ చిత్రం కేవలం టాలీవుడ్‌కే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందనే అంచనాలు మొదటి రోజు నుంచే ఏర్పడ్డాయి.తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అతి ఘనంగా నిర్వహించనున్నారు మేకర్స్. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అభిమానులు హాజరుకానుండగా, సుమారు 50,000 మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారని అంచనా.ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అందరికీ చేరవేయడం కోసం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లు జియో సినిమా మరియు హాట్‌స్టార్‌లు ఈ ప్రత్యక్ష ప్రసార హక్కులను సొంతం చేసుకున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం ఈవెంట్ కోసం ప్రత్యేకంగా అలంకరించబడుతున్నదని, దేశంలోనే అతి పెద్ద ప్రీ-టీజర్ లాంచ్ ఈవెంట్‌గా నిలవబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ప్రియాంక చోప్రా తన అభిమానులతో "ఆస్క్ మీ ఎనీథింగ్" సెషన్‌లో పాల్గొని, కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది.

# మాస్ ఈజ్ బ్యాక్



మరికొన్ని రోజుల్లో బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న "అఖండ 2" నుంచి మొదటి ఆడియో సింగిల్ రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో ఎక్సైట్మెంట్ ఎక్కడికో వెళ్లిపోయింది. అయితే ఇప్పటిదాకా యూనిట్ నుంచి పెద్దగా ప్రమోషనల్ కంటెంట్ రాలేదు. ఇప్పుడు ఆ నిశ్శబ్దాన్ని చెరిపేసే సాంగ్ వస్తోందట. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ సాంగ్ గురించి తెగ ఊరిస్తున్నాడు. "శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన ఈ పాటను వింటే నిద్రపట్టదట, ఆ ఎనర్జీ మనలో ప్రవహిస్తుందట. ఇది సాధారణ గీతం కాదు %–% ఇది శివుడి తాండవం!" అంటూ సోషల్ మీడియాలో ఫైర్ లెవెల్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తమన్ నుంచి ఇలా వస్తే ఫ్యాన్స్ అంచనాలు ఆకాశాన్నంటడం సహజమే. ఇకపోతే, రిలీజ్ డేట్‌కు కేవలం మూడువారాలు (23 రోజులు) మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ తక్కువ టైమ్‌లోనే అఖండ 2 టీమ్ అన్నీ ఫినిష్ చేసి ప్రమోషన్స్‌ను రాకెట్ స్పీడ్‌లో పూర్తి చేయాల్సి ఉంది. ఎందుకంటే ఇది ప్యాన్ ఇండియా రిలీజ్. కేవలం తెలుగు కాకుండా హిందీ, తమిళం, కన్నడ, మలయాళం మార్కెట్లలో కూడా భారీగా బజ్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో సినిమా గ్యాప్‌ను "చికిరి చికిరి" సాంగ్ తీర్చేసింది. ఆ పాటకు చరణ్ డాన్స్, ఏఆర్ రెహమాన్ వైబ్స్ కలిసిపోవడంతో నార్త్ నుంచి సౌత్ దాకా వైరల్ అయిపోయింది. ఇప్పుడు ఆ స్థాయిని అఖండ 2 తాండవం సాంగ్ అందుకోవాలి. తమన్ మాటల ప్రకారం పాట ఎక్స్‌ట్రా ఆర్డినరీగా ఉంటే, ఈ సినిమా ప్రమోషన్‌కు అదే స్టార్ట్‌పాయింట్ అవుతుంది. ఇక యూనిట్ లోపల టాక్ ప్రకారం %–% "సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది" అంటున్నారు. కానీ ఆ ఎమోషన్ పబ్లిక్ కి రీచ్ కావాలంటే, సరైన ఆల్బమ్, టీజర్, ట్రైలర్ చాలా కీలకం. అందుకే రాబోయే మూడు వారాల్లో బోయపాటి, బాలయ్య, తమన్ త్రయం అగ్నిదేవుడి వేగంతో పరిగెత్తబోతున్నారని టాక్. అదే సమయంలో బాలయ్య ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో గట్టిగా ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. "మాస్ ఈజ్ బ్యాక్" అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ టీమ్ కూడా రిలీజ్ ముందురోజు ప్రీమియర్స్ ప్లాన్ చేస్తోందట. "ఓజీ" తరహాలో స్పెషల్ షోలు వేస్తే హైప్ ఇంకా రెట్టింపు అవుతుందని బోయపాటి టీమ్ భావిస్తోంది. కేజీఎఫ్, పుష్ప, బాహుబలి, కాంతార తరహాలో సీక్వెల్ మొదటి పార్ట్‌ను మించిపోయేలా హిట్టవ్వాలని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. "అఖండ 2" అదే స్థాయిలో తాండవం చేస్తే, అది బాలయ్య కెరీర్‌లో కొత్త యుగం అవుతుంది!

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.